తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు గవర్నర్కు ఆహ్వానం.

హైదరాబాద్, ఆగస్టు, 18: హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు. మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీ ని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు.

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 269 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | బుధవారం,ఆగస్టు 19, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం: టీపీసీసీ చీఫ్

హైదరాబాద్, ఆగస్టు18: 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్లోని గాంధీభవన్లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు.



ఎన్నికల సంఘం గైడ్లైన్స్తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు.దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. తెలంగాణలో ఎస్ఐఆర్కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.

కరీంనగర్ లో గణేష్ మండపాలన్నింటికీ ఉచిత కరెంట్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





కరీంనగర్ : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలన్నింటికీ ఉచితంగా కరెంట్ ను అందించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకు అయ్యే కరెంట్ బిల్లులన్నీ కరీంనగర్ కార్పొరేషన్ చెల్లిస్తుందని ప్రకటించారు. భక్తియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏటా దాదాపు 2 వేల గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ మండపాలకు వినియోగిస్తున్న కరెంట్ ఛార్జీలను మొత్తం బండి సంజయ్ కుమార్ తన సొంత డబ్బులు వెచ్చించి చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో గణేశ్ మండపాల కరెంట్ బిల్లులన్నీ కార్పొరేషన్ చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.కరీంనగర్ పర్యటనలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్ లోని శ్రీరాంనగర్ కాలనీలో కోటి రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రవుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ. తనను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో 5 వేల కోట్లతో జాతీయ రహదారులను నిర్మించినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి రూ. 5 లక్షల చొప్పు నిధులు ఇచ్చానని, రాబోయే రోజుల్లో పెద్ద మొత్తంలో నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు.మరోవైపు తనను నమ్మి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు 100 రోజుల్లోనే రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ పేరుతో రూ.940 కోట్ల నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేసినట్లు వివరించారు. వరంగల్ కు సైతం స్మార్ట్ సిటీ నిధులొచ్చినప్పటికీ అక్కడ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తనపై నమ్మకం ఉంచిన కరీంనగర్ ను అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో తెలుగు రాష్ట్రాల్లోనే అగ్రభాగాన ఉంచేందుకు శాయాశక్తుల క్రుషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా కలిసికట్టుగా ఉంటూ కరీంనగర్ ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీలో 15వ ఆర్ధిక సంఘం నిధులకు సంబంధించి రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు

హైదరాబాద్: సామాజిక న్యాయం పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆమె, మంత్రివర్గంలో బీసీలు, మహిళలు, ఎస్సీ/ఎస్టీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని దుయ్యబట్టారు. 56 శాతం ఉన్న బీసీలకు కేవలం ముగ్గురికే, మహిళలకు ఇద్దరికే మంత్రి పదవులు ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 6న 'సామాజిక న్యాయ సంకల్ప సభ' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మేము సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పెట్టిన తర్వాతే ముఖ్యమంత్రి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం మొదలుపెట్టాడు. మా సభ తర్వాత కచ్చితంగా సామాజిక తెలంగాణ గురించి మాట్లాడే అనివార్యత వస్తుందని చెప్పాం. ఇప్పుడు అదే జరిగింది. 31 నెలలుగా మాట్లాడని ముఖ్యమంత్రి మా ఒత్తిడి కారణంగా సామాజిక న్యాయం అనే మాట మాట్లాడుతున్నారు. మేము తీసుకొచ్చిన అనివార్యత కారణంగానే అధికారంలో ఉన్న పార్టీ దిగివచ్చి సామాజిక న్యాయం అంటోంది. కానీ ముఖ్యమంత్రి సామాజిక అన్యాయం అనాల్సింది పోయి సామాజిక న్యాయం అన్నట్లు అనిపిస్తోంది. ఎందుకంటే ఆయన చేసేదే సామాజిక అన్యాయం. కానీ సామాజిక న్యాయం అంటాడని అన్నారు.

నిజంగా సామాజిక న్యాయంపై చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గంలో 16 మంది ఉంటే ముగ్గురు మాత్రమే బీసీలు ఉంటారా? ఏడుగురు మాత్రమే బీసీలు ఉన్నారు. అందరికీ మంత్రి పదవులు సాధ్యమా అంటే ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు కదా? వాళ్లలో మీకు ఎవరు కూడా అర్హత ఉన్నవాళ్లలాగ కనిపించలేదా? ఇద్దరు ఆడబిడ్డలకు మంత్రి పదవులు ఇచ్చామని చెబుతున్నారు. అది 33 శాతం అవుతుందా? తెలంగాణ ఉద్యమకారురాలు విజయశాంతి ని ఎమ్మెల్సీ చేసి సైలెంట్ చేశారు. ఆమెకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అందుకే ఈ ముఖ్యమంత్రి సామాజిక న్యాయం అంటే మనం నమ్మవద్దు. మేక వన్నె పులి మాదిరిగా ఆయన సామాజిక న్యాయం అంటున్నాడని అన్నారు.

ఇటీవల అడ్వయిజరీ పదవులు వీహెచ్ కి, శశిధర్ రెడ్డి కి ఇచ్చారు. కానీ వీహెచ్ కి చాలా తక్కువ జీతం, తక్కువ ర్యాంక్ ఇచ్చారు? కాంగ్రెస్ లో ఎప్పటి నుంచో ఉండి మేము చిన్ననాటి నుంచి కూడా రాజీవ్ గాంధీ జయంతి నిర్వహిస్తున్న వ్యక్తి వీహెచ్. ఆయనకు తక్కువ జీతం, తక్కువ ర్యాంక్ ఇచ్చారు. శశిధర్ రెడ్డికి మాత్రం రెండున్నర లక్షల జీతం ఇచ్చారు. ఎందుకు వారిద్దరిలో అంత వత్యాసం? దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఆర్టీఐ కమిషనర్లు ఇస్తే వారిలో ఒక్క బీసీ కూడా లేదు. పైగా ఆర్టీఐ కమిషనర్ భార్యను చిత్రపురి కాలనీ సొసైటీలో మెంబర్ ను చేశారు. చిత్రపురి కాలనీ వాళ్లకు న్యాయం చేస్తానని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఊదరగొట్టారు. 52 జడ్జిమెంట్లు ఉన్నా సరే వారికి న్యాయం చేయటం లేదు. సంబంధం లేని వాళ్లకు సొసైటీలో పదవులు ఇచ్చారు. ఎటు పక్క చూసిన సరే అగ్రకులాలకు చెందిన వారికే పదవులు ఇస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి మాట్లాడేది సామాజిక న్యాయం, కానీ చేసేది అటవీక న్యాయం. అడవిలో బలమైన జంతువుదే రాజ్యం. మనం అలా ఉండకూడదని సోసైటీగా ఉండాలని అనుకున్నాం. మాటల్లో కాకుండా చేతల్లో సామాజిక న్యాయం అనేది చేసి చూపాలి. గత రెండేళ్లలో 5 లక్షల 96 వేల కోట్ల బడ్జెట్ పెడితే బీసీల కోసం ఖర్చు చేసింది 5 వేల 5 వందల కోట్లే. అంటే ఒక్క శాతం మాత్రమే బీసీల కోసం ఖర్చు చేశారంటే ఎంత అన్యాయం. బీసీల జనాభా ఎంత? మీరు ఖర్చు చేసింది ఎంత? మహిళలపై కూడా మీకు గౌరవం లేదు. గాంధీ భవన్ లో ఎంతమంది మహిళలు పదవుల కోసం ధర్నా చేశారు? ప్రియాంక గాంధీ పోటీ చేస్తే మీరంతా వెళ్లి గెలిపించుకుంటారు. కానీ మీనాక్షి నటరాజన్ ను మాత్రం ఈ ముఖ్యమంత్రే కుట్ర చేసి ఓడిస్తాడు. ఇదేనా మీరు చెప్పే సామాజిక న్యాయం, మాటల్లో కాదు చేతల్లో ఉండాలి. యాదగిరి గుట్టలో డిప్యూటీ సీఎం గారిని కింద కూర్చోబెట్టి అవమానించారు. ఎంపీ వంశీ కి కనీసం పుష్కరాల ఇన్విటేషన్ కూడా ఇవ్వలేదు. బీసీ బిడ్డలు మంత్రి వాకిటి, కొండా సురేఖలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘోరంగా అవమానించారు. పొంగులేటి కన్నా సీనియర్ అయిన కొండా సురేఖను అవమానించలేదా? లంబాడాలు మినిస్టర్ గా లేని ఏకైక కేబినెట్ మీదేనని ఆరోపించారు.



కె. కేశవరావు అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కె. కేశవరావు అధ్యక్షతన ఆయన నివాసంలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ నేపథ్యంలో కమిటీ ఇప్పటికే వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, ప్రజాసంఘాలు మరియు సమాజంలోని సబ్బండ వర్గాల ప్రతినిధులతో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపింది.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వివిధ వర్గాల నుంచి వారి అనుభవాలు, అభిప్రాయాలు, సలహాలు మరియు సూచనలను కమిటీ స్వీకరించింది. ఉద్యమ స్వరూపం, వివిధ దశల్లో ప్రజల భాగస్వామ్యం, ఉద్యమకారుల గుర్తింపునకు అవసరమైన ప్రమాణాలు తదితర అంశాలపై వచ్చిన సూచనలను సమావేశంలో



సమీక్షించారు.స్వీకరించిన సలహాలు, సూచనలు మరియు ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియకు సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, త్వరలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం కానుంది.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల సేవలను సముచితంగా గుర్తించి, పారదర్శకంగా మరియు సమగ్రంగా గుర్తింపు కల్పించేందుకు కమిటీ కట్టుబడి ఉందని సమావేశంలో సభ్యులు అభిప్రాయపడ్డారు.

క్షమాపణలు కాదు రాజీనామా చేయాలి

హైదరాబాద్, ఆగస్ట 18: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను



నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు.భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ం లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ం భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

రేవంత్ ఇల్లు కూడా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

బుధవారం,ఆగస్టు 19, 2026

ఐదేళ్లలో దశాబ్దాల అభివృద్ధి

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జాతిని ప్రధానంగా సప్త ధార గురించి ప్రస్తావించారు. గతాని కంటే భిన్నంగా ఈసారి మోడీ తక్కువ సమయం మాట్లాడినప్పటికీ.. అసలైన విషయాల గురించి ప్రస్తావించారు. గతంలో కరోనా సమయంలో దేశ ప్రధాని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. అంతకుముందు మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని అమలులోకు తీసుకొచ్చారుగతంలో కరోనా సమయంలో దేశ ప్రధాని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. అంతకుముందు మేకింగ్ ఇండియా కార్యక్రమాన్ని అమలులోకు తీసుకొచ్చారు. ఇప్పుడు ఏకంగా సప్త ధారను ప్రకటించారు. దీని ప్రకారం భారత దేశంలో తయారీ పరిశ్రమ వేగవంతం కానుందిని నరేంద్ర మోడీ ప్రకటించారు. తయారీ రంగం.. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ రంగం.. ఏఐ డీప్ టెక్.. డిఫెన్స్.. కనెక్టివిటీ.. గ్రీన్ బ్లూ ఎకానమీ విస్తరణ.. సాఫ్ట్ పవర్ సెక్టార్ల మీద ప్రధానంగా దృష్టి సారించబోతున్నట్లు ప్రకటించారు. గ్లోబల్ కాంపిటీషన్ తట్టుకునే విధంగా భారతదేశానికి ఈ పాలసీ అత్యంత కీలకమవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.చైనా తయారీ రంగంలో.. అమెరికా ఏఐ డీప్ టెక్ లో.. ఇజ్రాయిల్ డిఫెన్స్ లో.. రష్యా కనెక్టివిటీలో.. యూరప్ దేశాలు గ్రీన్ బ్లూ ఎకానమీలో అద్భుతాలు సాధిస్తున్నాయి. అయితే ఈ రంగాలు మొత్తం భారతదేశంలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఎందుకంటే ప్రపంచంలోనే అత్యధిక జనాభా భారత దేశంలో ఉంది. పైగా యువశక్తి కూడా ఈ దేశానికి ప్రధాన బలం. అందువల్లే ఈ స్థాయిలో భారత్ ఈ రంగాల మీద దృష్టి పెట్టింది.సప్త ధారలో భాగంగా దశాబ్దాలుగా సాధించాలని అభివృద్ధిని దీని ద్వారా కేవలం ఐదు నుంచి ఏడు సంవత్సరాల లోనే చేసి చూపించవచ్చని నరేంద్ర మోడీ చెబుతున్నారు. ప్రకృతి, తీర ప్రాంతాల వనరుల మీద పెట్టుబడులు పెట్టడం ద్వారా గ్రీన్ బ్లూ ఎకానమీ ని డెవలప్ చేయడానికి ఆస్కారం ఉంటుంది. సాఫ్ట్ పవర్ లో భాగంగా.. భారతదేశ సంస్కృతిని.. సంప్రదాయాలను.. యోగ.. ఆయుర్వేదం.. యునాని వంటి వైద్య విధాలను విస్తరించి.. భారత బ్రాండ్ మొత్తాన్ని ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. తయారీ రంగం.. వ్యవసాయం.. టెక్నాలజీ.. రోడ్ల అనుసంధానం.. డిఫెన్స్ వంటి రంగాలలో భారీగా ఉపాధి అవకాశాలు.. పెట్టుబడులు పెట్టడం ద్వారా.. ఎక్కువ అభివృద్ధి సాధించడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే ఈ రంగాలలో భారతదేశంలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయి. పైగా వీటి ఎగుమతులను ఇతర దేశాలకు పంపించడానికి ఆస్కారం ఉంది. అందువల్లే సప్త ధారలో నరేంద్ర మోడీ ఈ రంగాలను పదే పదే ప్రస్తావించారు. భవిష్యత్తు కాలంలో వీటి ఆధారంగానే ప్రపంచ మనుగడ సాగుతుంది. అందువల్లే వీటి మీద నరేంద్ర మోడీ దృష్టిపెట్టి.. తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.ప్రపంచం మొత్తం ప్రస్తుతం టెక్నాలజీలో దూసుకుపోతోంది. టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెట్టిన దేశాలు పండగ చేసుకుంటున్నాయి. టెక్నాలజీ ముందుకు నడవాలంటే ఖచ్చితంగా సెమీ కండక్టర్లు ఇప్పుడు చాలా అవసరం. సెమీ కండక్టర్లకు సంబంధించి ప్రపంచ అవసరాలను తైవాన్ తీరుస్తోంది. దక్షిణ కొరియాకు కూడా ఇందులో భాగముంది. అయితే ఇప్పుడు సెమీ కండక్టర్ల తయారీలో భారత్ కూడా ప్రగతిని సాధిస్తుంది. వచ్చే రోజుల్లో సొంతంగా వీటిని తయారు చేసుకోవాలని నిర్ణయించుకుంది. అందువల్ల నరేంద్ర మోడీ తన సప్త ధార కార్యక్రమంలో టెక్నాలజీకి పెద్దపీట వేశారు. ఇక సముద్ర తీర ప్రాంతాలలో పర్యటకానికి ఎక్కువగా ఆస్కారం ఉంటుంది.మాల్దీవులు వంటి దేశం ఆర్థికంగా ఒకప్పుడు బలంగా ఉందంటే దానికి ప్రధాన కారణం తీర ప్రాంత పర్యాటకమే. మనదేశంలో తీర ప్రాంత రాష్ట్రాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిలో ఇప్పటికీ అనుకున్న స్థాయిలో టూరిజం అభివృద్ధి కాలేదు. ఆ ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టి.. టూరిజం డెవలప్ చేస్తే అవకాశాలు పెరుగుతాయి. విదేశీ మారకద్రవ్యం కూడా అధికంగా వస్తుంది. ఈసారి ప్రసంగంలో పాకిస్తాన్ పేరును ప్రధాని మోదీ ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఇక చైనా ప్రస్తావన కూడా తీసుకురాలేదు. మన సరిహద్దు ఉగ్రవాదం, సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడలేదు. కశ్మీర్ అంశం లేకుండా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం 1998 తర్వాత ఇదే అని చెప్పుకోవచ్చు. ఇది యాదృచ్ఛికం కాదు. పొరుగు దేశాలు తమ పరిధిలోనే ఉన్నాయని, దుస్సాహసానికి అవకాశం లేదని పరోక్షంగా ప్రపంచానికి తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌పై ప్రభావం, చైనా వైపు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సరిహద్దు ఉగ్రవాదం గణనీయంగా తగ్గిందని, కశ్మీర్ ప్రశాంతంగా ఉందని మోదీ పరోక్షంగా కశ్మీర్, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రస్తావిచలేదు.ఇక మోదీ ప్రసంగానికి విరుద్ధంగా ఉంది పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగం. పాకిస్తాన్ వైపు నుంచి రా, పీవోకే అల్లర్లు, బలూచిస్తాన్ దాడులు, సింధూ జలాలపై నిందలు భారత్‌పై వేస్తున్నారు. భారత నామస్మరణ లేకుండా పాకిస్తాన్ నేతలు మాట్లాడడం లేదు. భారత్ మాత్రం ఆ దేశం పేరు కూడా ఎత్తకుండా ఉండటం మన నమ్మకానికి నిదర్శనం. ఎదురుపక్షం ఎంత మాట్లాడినా, భారత్ ఆ విషయాలను పట్టించుకోవడం లేదనే సందేశం అగ్నివీర్‌లను ఈ ప్రక్రియలో ఉపయోగించుకునే అవకాశం ఉందని అనుకోవచ్చు. సైన్యంలో శిక్షణ, క్రమశిక్షణ పొంది గ్రామాలకు తిరిగి వచ్చిన వారు సివిల్ డిఫెన్స్‌లో కీలక పాత్ర పోషించగలరు. ఇజ్రాయెల్ తరహాలో సివిలియన్ స్థాయిలో భద్రతా సామర్థ్యం పెంచుకునే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు.రాబోయే ఐదు నుంచి ఏడు ఏళ్లలో గత 50 ఏళ్లలో చేయనంత అభివృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. సైన్యం, ఆయుధాల తయారీపై కూడా ప్రస్తావన ఉంది. అయితే బాహ్య ముప్పుల కంటే అంతర్గత భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది.

- ఎడిటర్

ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు కు గవర్నర్కు ఆహ్వానం.



హైదరాబాద్, ఆగస్టు, 18: హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు.

మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు.

జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

నేడు పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనులపై మంత్రుల పర్యటన
164.64 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



పెద్దపల్లి జిల్లాలో ఆర్అండ్బీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు బుధవారం అభివృద్ధి పనులపై పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా నుల్తానాబాద్,పెద్దపల్లి,మంథని, రామగుండం ప్రాంతాల్లో ఆర్అండ్బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనతో పాటు వలు బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఈ పర్యటన ఉదయం 11:30 గంటలకు పెద్దపల్లి ×ణూజకు మంత్రులు చేరుకొని అనంతరం 11:45 నుంచి 12 గంటల వరకు గర్రెపల్లి వద్ద ఆర్అండ్బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:10 నుంచి 1:45 గంటల వరకు సుల్తానాబాద్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించి, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 నుంచి 2:30 గంటల వరకు శివపల్లిలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నివాసంలో భోజనం చేస్తారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆర్అండ్బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4:30 నుంచి 5:45 గంటల వరకు రామగుండంలో ఆర్అండ్బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహిస్తారు.

ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి సీపీకి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.ఏసీపీ కార్యాలయంలోని వివిధ రికార్డులను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు,వాటి పురోగతి,నిందితుల అరెస్టులు,ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కిందనమోదైన కేసుల స్థితిగతులు,పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు.కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను ఏసీపీ రమేష్,నుఅడిగి తెలుసుకున్నారు.

రౌడీషీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘాఉంచి,వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సీపీసూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మార్షల్ ఆర్ట్స్లో కనకరపు రాజశేఖర్ ఘనత..
- ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ 3 డిగ్రీ సొంతం



వేములవాడ, ఆగస్ట్ 18 : కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో వేములవాడకు చెందిన యువకుడు అద్భుత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ 3 డిగ్రీ సాధించాడు. కరీంనగర్ పట్టణంలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్లో మంగళవారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.

వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ మన్నన్ పర్యవేక్షణలో 15 సంవత్సరాల నుండి శిక్షణ పొందుతున్న వేములవాడకు చెందిన యువకుడు, సీనియర్ కరాటే ఇన్స్ట్రక్టర్ కనికరపు రాజశేఖర్ ఈ పరీక్షల్లో తన సత్తా చాటాడు. కరాటేలో అత్యంత కఠినమైన కటాస్, కుమిటే విన్యాసాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్'3 డిగ్రీ కైవసం చేసుకున్నాడు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ చేతుల మీదుగా కనకరపు రాకేష్ బ్లాక్ బెల్ట్తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.

కరాటే గ్రేడింగ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాజశేఖర్ ను ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు కొండ దేవయ్య, సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్, పలువురు కరాటే ఇన్స్ట్రక్టర్లు, అభినందించారు. అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు రాజశేఖర్, మోయిజ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376 వ జయంతి వేడుకలలో మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పవర్ : ఆగష్టు-18: ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆ మహానుభావునికి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి గారు

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించిన వీరుడు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు, ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.

పాపన్న గౌడ్ తన కాలంలోనే సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అని పేర్కొన్నారు.

అణగారిన వర్గాలకు అండగా నిలిచి, పేద ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవ భావనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పావన్న గౌడ్ పోరాటానికి ప్రత్యేకమైన స్థానం ఉందని, ఆయన సేవలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గారు ఆకాంక్షించారు.

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్లో కొత్త గా వన్వేలు..
వాహనదారుల అయోమయం

హైదరాబాద్: నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన వన్వే నిబంధనలతో వాహనదారులు అయోమయం, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గందరగోళంలో కొత్త మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం, ఆఫీసులు, ఇళ్లకు చేరుకోవడానికి ఉద్యోగులకు అదనంగా సమయం పడుతోంది. సాధారణంగా వెళ్లే దారులు మూసివేయడంతో గల్లీ రోడ్లలోకి వాహనాలు మళ్లుతున్నాయి. దీంతో చిన్నచిన్న రహదారుల్లోనూ భారీగా ట్రాఫిక్ జామ్లు ఏర్పడుతున్నాయి.

వన్వే నిబంధనల కారణంగా తమ ప్రయాణ దూరం పెరిగిందని వాహనదారులు చెబుతున్నారు. దీంతో పెట్రోల్, డీజిల్ ఖర్చులు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల్లో ప్రయాణించే వారు సైతం మారిన మార్గాల కారణంగా ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు రెండేళ్లపాటు కొనసాగితే పరిస్థితి ఎలా ఉంటుందోనని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి, వాహనదారులకు ఇబ్బందులు తగ్గించాలని కోరుతున్నారు.

St. PETER'S ENGINEERING COLLEGE
Giving Wings To Thoughts
(UGC - AUTONOMOUS | Affiliated to JNTU Hyderabad)
Approved by AICTE, An ISO Certified Institution
NAAC NBA NATIONAL BOARD OF ACCREDITATION
nirf INNOVATION India Ranking 2023 151-300 Rank Band
Opp. Forest Academy, Kompally Road, Dullapally, Maisammaguda, Medchal, Hyderabad - 500100, Telangana, India.

ADMISSION NOTIFICATION-MBA-CATEGORY-B
[SEATS FOR THE ACADEMIC YEAR 2026-27]


Application form for admission into 1styear MBA in the following courses under Category-B Seats can be obtained from the college counter /download from the college website (WWW.specthyd.ac.in).

COURSE	INTAKE	SEATS
MBA	120	36

Filled in application along with copies of relevant certificates and registration fee of Rs.2000/- (Non–refundable) in cash or by D.D. in favour of the Principal, St. Peters Engineering College, payable at Hyderabad can be submitted in person at the college on any working day between 10.00a.m. to 4.00 p.m. or by post so as to reach on or before 26/08/2026 by 4:00 P.M. The tuition fee fixed by TAFRC is Rs.27,000/-p.a. The eligibility and admission will be as per the rules of the Government of Telangana.

Date:-19/08/2026 Secretary

ఇది టోల్ ఫ్రీ నెంబర్ కాదు టోల్ ఫీ నెంబర్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైవేల మీద వాహనాలకు టోల్ ఫీజు వసూలు చేసినట్లుగానే ప్రభుత్వం 1800 599 4788 టోల్ ఫ్రీ నెంబర్ ప్రవేశపెట్టి కమిషన్‌లు దండుకుంటోందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. 22ఏ కింద బ్లాక్ లిస్టులో పెట్టిన ఆస్తులకు సంబంధించి సర్కారు ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టింది. కస్టార్జితమైన ఆస్తులు కూడా కొన్ని పొరపాటున బ్లాక్ లిస్టులో ఉన్నాయని, టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే వాటిని బ్లాక్ లిస్టు నుంచి తీసేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు.అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయగానే మాకు 30% ఇస్తే తీసేస్తామని డీల్ చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు నేరుగా డబ్బులు సంపాదించుకోవడానికే ఈ నెంబర్ పెట్టారని ఆరోపించారు. 22-ం తీసుకొచ్చి ఆస్తులను, ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టింది మీరే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని మండిపడ్డారు. తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లను కూడా 22-ం లోకి తీసుకొచ్చారని అన్నారు.రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకే కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపించారు. ఇంతకుముందు కలెక్టర్లకు, ఎమ్మార్వోలకు తెలియకుండా పొంగులేటి భూభారతిలో 22 వేల ట్రాన్సాక్షన్స్ చేశాడన్నారు. అయితే దాని గురించి ఇప్పటివరకు మాట్లాడలేదని చెప్పారు.

ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల అవస్థలు

విద్యార్థులతో కలిసి తల్లిదండ్రుల ధర్నా



నాంపల్లి, ఆగస్టు 18 : నాంపల్లి మండలం చిట్టెంపహాడ్ ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయురాలు ఉండడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడానికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఇప్పటికే అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థుల భవిష్యత్ కోసం ఆవేదన చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి రోడ్డుపై ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. రోడ్డుపై వాహనాలు బారులు తీరడంతో నాంపల్లి సీఐ దూది రాజు, ఏ ఎస్ఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో మాట్లాడి ధర్నాను విరంపజేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ క్లియర్ చేశారు.

కారేపల్లి ఏకలవ్య పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కారేపల్లి, ఆగస్టు 19 : ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో గల ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర.ఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో తిరిగి పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రవేశాలు, వారికి అందిస్తున్న ఆహారం, ఫలితాల పట్ల ఆరా తీశారు. తరగతి గదుల్లోకి వెళ్లి బోధన తీరును పరిశీలించారు. ల్యాబ్, లైబ్రరీ, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వరకు ఖమ్మం-చీమలపాడు ఆర్టీసీ బస్సును నడపాలని, నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల భవనం ప్రహరిపై సోలార్ విద్యుత్ కంచెను ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రాంగణంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత ప్రతిపాదనలను తనకు పంపాలని సూచించారు.



డల్లాస్‌లో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

డల్లాస్, టెక్సాస్: డల్లాస్ పరిసర ప్రాంతం ఇర్వింగ్ నగరంలో ఉన్న అమెరికాలోనే అతిపెద్దదైన మహాత్మాగాంధీ స్మారకం వద్ద 'హర్ ఘర్ తిరంగా' అనే నినాదంతో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కార్యదర్శి రావు కల్వల స్వాగత శుభాకాంక్షలతో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ముందుగా సంగీత గురు సమీర శ్రీపాద ఆధ్వర్యంలో శిష్యులు అమెరికా జాతీయగీతంతో సహా అనేక భారతదేశభక్తి గీతాలను ఆలపించారు.మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి "భారతదేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని మహాత్మాగాంధీ, నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్, నేతాజీ, వీర సావర్కర్, భగత్ సింగ్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ త్యాగాలు మరువలేనివి అని అన్నారు. ప్రవాస భారతీయులుగా అమెరికా దేశ చట్టాలను గౌరవిస్తూ అమెరికా జనజీవన స్రవంతిలో భాగం కావలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారుముఖ్య అతిథిగా హాజరైన ఇర్వింగ్ నగర మేయర్ ఎల్ జపంటా మాట్లాడుతూ.. రెండు ప్రముఖ ప్రజాస్వామ్య దేశాలైన అమెరికా, భారత్ మధ్య దృఢమైన సంబంధాలు నెలకొల్పడంలో ప్రవాస భారతీయులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అన్నారు. భారత జాతీయగీతంతో పాటు అమెరికా జాతీయగీతం కూడా ఆలపించడం సబబుగా ఉందంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేక అతిథిగా హాజరైన ఈనాడు దినపత్రిక సంపాదకులు ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'ప్రవాస భారతీయులు మాతృభూమికి వేల మైళ్ల దూరంలో ఉన్నా వారి హృదయాలకు భారతదేశం ఎల్లప్పుడూ దగ్గరగానే ఉంటుందని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విదేశంలో విస్తరిస్తూ, భారతదేశ ప్రగతికి తోడ్పడుతున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత 79 సంవత్సరాల్లో భారత్‌లో అక్షరాస్యత 12 నుంచి 81 శాతానికి పెరిగిందని అన్నారు. ఒకప్పుడు ఆహార కొరతతో బాధపడిన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల ఉత్పత్తి దారుల్లో ఒకటిగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల సంఖ్య 20 నుంచి 1200కు పైగా పెరిగాయని, విమానాశ్రయాల సంఖ్య 12 నుంచి 166 కు పెరిగాయని వివరించారు. కొవిడ్ సమయంలో ఎన్నో దేశాలకు సైతం టీకాలను అందించే స్థాయికి భారత్ చేరిందని అన్నారు.ఆత్మీయ అతిథిగా హాజరైన ప్రముఖ కవి, సినీగీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు త్రివర్ణ పతాకంపై ఒక పద్యాన్ని గానం చేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు వామరాజు సత్యమూర్తి ప్రవాస భారతీయులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ రక్షణలో సైనికులగా సేవలందించి



అమెరికాలో స్థిరపడిన కల్నల్ రాకేష్ శర్మ, కల్నల్ హర్వీందర్ బింద్రా, 8 సంవత్సరాల్లోపు పిల్లలకు కొలంబియాలో నిర్వహించిన చెస్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన సరయు తలపనేనిలను ఇర్వింగ్ మేయర్ అల్ జపంటా, డా. ప్రసాద్ తోటకూర ఇతర అతిథులు సన్మానించారు.మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కో చైర్మన్ తాయబ్ కుండావాలా వందన సమర్పణ చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, చినసత్యం వీర్నపు చేసిన సేవలను కొనియాడారు. బోర్డు సభ్యులు కలై, మురళి వెన్నం, మూర్తుజా, రాజేంద్ర వంకావాలా, తిరుమల్ రెడ్డి, అనంత్ మల్లవరపుతో సహా ఎంవీఎల్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ పూర్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. కే అరవిందరావు, ప్రవాస భారతీయులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం 'ఇండియా టుడే' రెస్టారెంట్ వారు అల్పాహారం అందజేశారు.

సీజేపీ పార్లమెంట్ మార్చ్ చట్ట వ్యతిరేకం..

పరిస్థితి ఉద్రిక్తంగా మారినందుకే లాఠీఛార్జ్.. ఢిల్లీ పోలీసుల వెల్లడి


జూలై 20న సీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన పార్లమెంట్ మార్చ్ చట్టవ్యతిరేకం అని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ మార్చ్‌కు అనుమతి లేదని, అలాగే, అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారినందువల్లే బలప్రయోగం చేయాల్సి వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టుకు పోలీసులు తమ వాదన వినిపించారు. సీజేపీ ఆందోళన సందర్భంగా అక్కడి విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు, కేంద్ర బలగాలు లాఠీచార్జి చేసిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో టియర్ గ్యాస్, పెల్లెట్స్ ప్రయోగం కూడా జరిగింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి.దీంతో పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనికి ఢిల్లీ పోలీసులు బదులిస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. సీజేపీ ఆందోళనకు అనుమతి లేదని, అది చట్టవ్యతిరేకం అన్నారు. ఈ అఫిడవిట్‌లో పోలీసులు పేర్కొన్న వివరాల ప్రకారం.. సీజేపీ నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌కు జంతర్ మంతర్ వద్దకు 30,000 మంది వరకు వచ్చారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేర వారంతా నిలిచి



ఉన్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు 5,000 మంది పోలీసులు, భద్రతా సిబ్బంది ఉన్నారు. మొదట ఈ ర్యాలీ శాంతియుతంగా జరిగింది. ఆ తర్వాత కొందరు ఆందోళనకారులు బారికేడ్లు దాటుకుంటూ పార్లమెంట్ వైపు దూసుకొచ్చారు. దీంతో ఆందోళనకారులకు, భద్రతా బలగాలకు మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ క్రమంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.దీంతో వారిని అదుపు చేసేందుకే బలప్రయోగం చేయాల్సి వచ్చింది. ఈ ఘర్షణల్లో 240 మంది పోలీసులు, భద్రతా సిబ్బంది గాయపడ్డారు. 200 మంది ఆందోళనకారులకు కూడా గాయాలయ్యాయి. ఆందోళనకారులు మరింత ముందుకు రాకుండా ఉండేందుకు, శాంతి భద్రతల్ని కాపాడేందుకే లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. ఆందోళనలో పాల్గొన్నవారిలో కొందరిపై క్రిమినల్ కేసులు కూడా ఉన్నాయి. 2,873 మందిపై హత్యాయత్నం, దోపిడీ, పోక్సో సహా పలు క్రిమినల్ కేసులున్నాయి. వీటిని సిట్ విచారిస్తోంది. ఆందోళనకారుల్ని అదుపు చేసేందుకు మేకులు కలిగిన లాఠీల్ని వాడలేదు. దీనికి సంబంధించి వైరల్ అయిన ఫొటోల్లో ఉన్నది పోలీసు కాదు.. ఆందోళనకారుడు.ఈ నిరసన సందర్భంగా కొందరు పోలీసులపై దాడికి పాల్పడ్డారు. వారిపై దాడి జరిగింది అంటూ వైరల్ అయిన కంటెంట్‌లో పూర్తి వివరాలు లేవని, వాటిలో స్పష్టత లేదని పోలీసులు తెలిపారు. ఆందోళనలో పాల్గొన్న నిందితుల్ని గుర్తించేందుకు ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ వాడినట్లు పోలీసులు తెలిపారు.అసలు ఆ ర్యాలీకే అనుమతిలేదు. అది చట్ట వ్యతిరేకం.

ఈవీ, సీఎన్‌జీ వాహనాల ఏజ్ లిమిట్‌పై కేంద్రం కీలక ప్రతిపాదన.. ఇకపై 20 ఏండ్లు నడుపొచ్చా..!

కమర్షియల్ ఎలక్ట్రిక్ హైడ్రోజన్ సీఎన్‌జీ (అఔఉ) వాహనాల ఏజ్ లిమిట పై కేంద్ర ప్రభుత్వం (జనితినీని ఉ నీలబి) కీలక ప్రతిపాదన చేసింది. జాతీయ పర్మిట్ పరిధిలో ఉన్న ఈ వాహనాల గరిష్ఠ వయసును మరో ఐదేళు పెంచాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించి కేంద్ర రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది.ప్రస్తుతం జాతీయ పర్మిట్ పరిధిలోని కొన్ని వాణిజ్య వాహనాలకు 12 ఏళ్లు, మరికొన్ని వాహనాలకు 15 ఏళ్ల వయోపరిమితి ఉంది. కేంద్ర ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు ఈ పరిమితి వరుసగా 17 ఏళ్లు, 20 ఏళ్లకు పెరగనుంది. అయితే ఈ సడలింపు అన్ని కమర్షియల్ వాహనాలకు వర్తించదు. బ్యాటరీ, హైడ్రోజన్, సహజ వాయువుతో నడిచే వాటికే పరిమితం కానుంది. కాలుష్యాన్ని తగ్గించే వాణిజ్య రవాణాను ప్రోత్సహించడంలో భాగంగానే ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది.జాతీయ పర్మిట్ ఉన్న వాహన యజమానులకు మరో వెసులుబాటును కూడా కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ప్రతి ఏడాది పర్మిట్ ఆథరైజేషన్ పునరుద్ధరించుకోవాల్సి ఉండగా.. ఇకపై ఒకేసారి ఐదేళ్లకు తీసుకునే అవకాశం కల్పించనుంది. వార్షిక రుసుము రూ.16,500గానే ఉంటుంది. ఐదేళ్లకు మొత్తం రూ.82,500 చెల్లించాల్సి ఉంటుంది. వాహనాలకు సంబంధించిన పత్రాల ప్రక్రియను కూడా సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. వాహన డేటాబేస్‌ను ఉపయోగించడం ద్వారా పేపర్ వర్క్‌ను తగ్గించనుంది.తాత్కాలిక రిజిస్ట్రేషన్ నిబంధనల్లోనూ మార్పులు ప్రతిపాదించింది. బాడీ అమర్చని చాసిస్‌కు ఆరు నెలల తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఇవ్వనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని ఒక్కోసారి 30 రోజులు చొప్పున పొడిగించే అవకాశం ఉంటుంది. ఈ ముసాయిదా నిబంధనలపై ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరారు. నోటిఫికేషన్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది.



కోతులను తప్పించబోయి కారు బోల్తా



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18 : కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు కారు ఫల్టీ కొట్టిన ఘటన మైసమ్మ కత్వ సమీపాన మంగళవారం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన సురుకంటి బస్వారెడ్డి పోచంపల్లి నుండి హైదరాబాద్‌కు కారులో ప్రయాణిస్తున్నాడు. పోచంపల్లి- కొత్తగూడెం ప్రధాన రహదారిలో కత్వ సమీపంలో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో రహదారిపై ఉన్న కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు కారు ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్వారెడ్డి స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

టిక్‌టాక్ వీడియోతో బయటపడ్డ అద్భుతం.. వెలుగులోకి అరుదైన జాతి చేప..



ఓ టిక్‌టాక్ వీడియో కారణంగా అరుదైన జాతికి చెందిన చేప ఒకటి వెలుగులోకి వచ్చింది. అచ్చం వానపాములా ఉండే చేపను సైంటిస్టులు గుర్తించారు. దానికి 'గంగాఇచ్థిస్ ఇండోనేపాలికస్' అని పేరు పెట్టారు. ఈ చేప మొదటి సారిగా 2024లో ఆన్‌లైన్‌లో దర్శనం ఇచ్చింది. ఇండియా, నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ వ్యక్తి దాన్ని వీడియో తీశాడు. ఆ వీడియోను టిక్‌టాక్‌లో షేర్ చేశాడు. వైరల్‌గా మారిన వీడియో సైంటిస్టుల దృష్టికి వెళ్లింది.బోర్‌వెల్ నీటినుంచి బయటపడ్డ ఆ చేపను మొదటి సారి చూసిన సైంటిస్టులు పొరపాటు పడ్డారు. చేపకు ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా దానిలో లేకపోవటంతో.. అదొక సరికొత్త జీవి అనుకున్నారు. కానీ, పలు పరిశోధనల తర్వాత దాన్ని చేపగా గుర్తించారు. ముంబైలోని థ్రాక్రే వైల్డ్ లైఫ్ ఫౌండేషన్‌కు చెందిన అంతర్జాతీయ సైంటిస్టుల బృందం, కోల్హాపూర్ యూనివర్శిటీకి చెందిన సైంటిస్టులతో పాటు మరి కొంతమంది ఆ జీవిపై పరిశోధనలు చేశారు.సైంటిస్టులు మాట్లాడుతూ.. 'విచిత్రమైన చేపను పట్టుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఈ చేపలు ఉన్న బోర్‌వెల్స్, బావులను గుర్తించటం.. వాటి యజమానుల నుంచి అనుమతులు తీసుకోవటం కోసం చాలా కష్టపడాల్సి వచ్చింది. మనుషుల సాయంతో నీళ్లను తోడాము. మొదటిసారి 2 వేల లీటర్ల నీళ్లను తోడి ఓ చేపను గుర్తించాము. అయితే, నీటిని తోడుతున్నపుడు గాయాలు అవ్వటం వల్ల అది కొద్దిసేపటికే చనిపోయింది. తర్వాత 500 లీటర్ల నీటిని తోడాము. అప్పుడు మరో చేప దొరికింది'..'ఆ చేప కేవలం నాలుగు సెంటీమీటర్ల పొడవు మాత్రమే ఉంది. చాలా లోతులో చీకటిలో ఉండటం వల్ల ఆ చేపకు కంటి చూపు సరిగా లేదు. రెక్కలు కూడా లేవు. మట్టి, నీటితో నిండిన రాళ్ల పొరల సాయంతో అది ఈదుతుంది. చూడ్డానికి వానపాములా ఉన్నా.. మైక్రో సీటీ స్కానింగ్‌లో అది ఎర్త్‌వామ్ ఈల్ ఫ్యామిలీకి చెందినదిగా తేలింది. గంగాఇచ్థిస్ అంటే గంగానదికి చెందిన చేప అని అర్థం. ఈ చేప గంగానది బేసిన్‌లో నివసిస్తుంది' అని వెల్లడించారు.

103 ఏళ్ల వృద్ధురాలి గొప్ప మనసు..
వరద బాధితులకు భారీ సాయం



అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాకు చెందిన 103 ఏళ్ల కనకలతా దాస్ మానవత్వాన్ని చాటుకున్నారు. వరదలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు తన జీవితకాలంలో దాచుకున్న పొదుపు మొత్తాన్ని ఆర్థిక సాయంగా అందించారు.ఇటీవల వచ్చిన వరదల కారణంగా శివసాగర్ జిల్లాలోని అమ్గురి గార్డెన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న ఆమె, వారికి తన వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే శివసాగర్ జిల్లా కమిషనర్ కార్యాలయానికి వెళ్లిన కనకలతా దాస్.. వరద బాధితులైన 77 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.2,000 చొప్పున మొత్తం రూ.1.54 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ డబ్బును ఆమె చాలా ఏళ్లుగా దాచుకున్న తన సొంత పొదుపు నుంచే ఇచ్చారు.103 ఏళ్ల వృద్ధురాలు చేసిన ఈ సాయం అక్కడి అధికారులను కూడా కదిలించింది. డిప్యూటీ కమిషనర్ మృదుల్ యాదవ్ ఆమె నుంచి విరాళాన్ని స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. కనకలతా దాస్ చేసిన ఈ మంచి పని ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది. వయసుతో సంబంధం లేకుండా అవసరంలో ఉన్నవారికి సాయం చేయాలనే మానవత్వానికి ఆమె ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడుతున్నారు. తన జీవితకాలంలో ఎంతో కష్టపడి దాచుకున్న పొదుపు మొత్తాన్ని సైతం వరద బాధితుల కోసం అందించి.. కనకలతా దాస్ సేవాభావం, దాతృత్వం, మానవత్వానికి ఆదర్శంగా నిలిచారు.

నిరాహార దీక్షను విరమించిన ఝార్ఖండ్
విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహతో..



రాంచీ: ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జేఎస్ఎస్సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షలను ఝార్ఖండ్ ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. వారాల తరబడి విద్యార్థులు నిరసన తెలపడంతో సోమవారం రాత్రి పరీక్షను రద్దు చేస్తున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో కొన్ని వారాలుగా చేస్తున్న నిరాహార దీక్షను ఝార్ఖండ్ విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహతో విరమించారు. రాంచీలోని సదర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహతోతో వలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. వారి స్పష్టమైన హామీ మేరకు తాను నిరశన దీక్షను విరమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది.ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహతో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జేఎస్ఎస్సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ముఠాల వెనుక ఉన్న అసలైన సూత్రధారులను పట్టుకోవడానికి ప్రభుత్వం, అధికారులు సమష్టిగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీలు, ఇతర అవకతవకలను నివారించే వ్యవస్థను తాము కోరుకుంటున్నామని నొక్కి చెప్పారు. 'నా జీవితంలో సీబీఐ లేదా సీఐడీ దర్యాప్తులకు ఆదేశించి, ఆ తర్వాత రద్దు చేసిన సందర్భాలను ఎన్నో చూశాను. ప్రశ్నపత్రాల లీకులు, అవకతవకలు మళ్లీ ఎప్పటికీ జరగవని ప్రభుత్వం హామీ ఇచ్చే వ్యవస్థ మనకు కావాలి' అని మహతో పేర్కొన్నారు. అలాగే పరీక్షా వ్యవస్థ నుంచి అవినీతిని తొలగించే ప్రయత్నాలకు విద్యార్థులు మద్దతు కొనసాగిస్తారని చెప్పారు. సంస్కరణల ప్రక్రియలో ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు.కాగా, విద్యార్థుల నిరసనతో ఝార్ఖండ్ ప్రభుత్వం దిగొచ్చింది. విద్యార్థులపై టియర్ గ్యాస్, లాఠీఛార్జ్ వంటి ఘటనలు జరిగినా వారు నిరసనను కొనసాగించడంతో ప్రభుత్వం తలొగ్గక తప్పలేదు. దీంతో సోమవారం రాత్రి జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జేఎస్ఎస్సీ-సీజీఎల్ పరీక్షలతో సహా టీడీపీఎల్ సంస్థ ద్వారా నిర్వహించిన అన్ని పరీక్షలు, వాటి ఆధారంగా చేపట్టిన నియామకాలను రద్దు చేస్తున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. అంతేకాకుండా 2014 నుంచి టీడీపీఎల్ నిర్వహించిన అన్ని పరీక్షలపై సీఐడీ, రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీతో విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. అయితే విద్యార్థులు మాత్రం సీబీఐతో విచారణ జరిపించాలని పట్టుబడుతూ నిరసనను విరమించడానికి నిరాకరిస్తున్నారు.

అత్తాపూర్ జాయ్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత
వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిందని బంధువులఆందోళన

హైదరాబాద్అత్తాపూర్ పిస్ పరిధిలోని జాయ్ హాస్పిటల్ వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జ్వరం అని హాస్పిటల్లో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమేకారణమంటూ మృతురాలి ధువులుఆసుపత్రి ముందు భారీగా చేరుకునిఆందోళనకు దిగారు. స్థానికంగా ఉండే శ్రీలత (28) అనే మహిళకు నిన్న జ్వరం రాగా కుటుంబ సభ్యులు ఆమెను అత్తాపూర్,సమీపలోనిజాయ్,హాస్పిటల్లోచేర్పించారు. నిన్నటి నుంచిచికిత్స అందిస్తున్నామని చెప్పిన ఆసుపత్రి యాజమాన్యం, రాత్రి సమయానికి పరిస్థితి విషమంగా ఉందంటూ ఐసీయూ (ఎఅజ)కి తరలించారు. ఆ తర్వాత శ్రీలత మృతి చెందినట్లు ప్రకటించడంతో బంధువులు షాక్కు గురయ్యారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపంచారు.

అయోధ్య రామ మందిరం విరాళాల కేసు.. చంపత్ రాయ్‌కు సిట్ క్లీన్‌చిట్..!

లఖ్‌నవూ: అయోధ్య రామ మందిరం విరాళాల కేసులో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) క్లీన్ చిట్ ఇచ్చినట్లు సమాచారం. ఆయనతో పాటు.. ట్రస్ట్ మాజీ సభ్యుడు అనిల్ మిశ్రాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. చంపత్ రాయ్‌కు విరాళాల చోరీ కేసుతో ఎలాంటి సంబంధం లేదని సిట్ తన తొలి నివేదికలో పేర్కొన్నట్లు



సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సిట్ తన నివేదికను రాష్ట్ర హోంశాఖకు ఇవ్వగా.. ఈ నివేదిక పరిశీలన అనంతరం తదుపరి చర్యల కోసం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు అందించినట్లు సమాచారం.యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ నివేదికలో చంపత్ రాయ్‌తో పాటు మాజీ ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా పేర్లు కూడా లేవని సమాచారం. అయితే, విరాళాల వ్యవహారంలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో వీరిద్దరూ జూన్ 27న ట్రస్ట్‌లోని తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అభ్యర్థన మేరకు సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలతో జూన్ 13న తొలి సిట్‌ను ఏర్పాటు చేశారు. లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ నేతృత్వంలో ఈ బృందం దర్యాప్తు చేపట్టింది.రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో మరో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణ నిర్వహిస్తోంది. దర్యాప్తును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సోమవారం సిట్‌ను ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జయమల్య బాగ్చి, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం.. దర్యాప్తు పురోగతిని వివరిస్తూ సీల్డ్ కవర్‌లో స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది. ఫోరెన్సిక్ ఆడిటర్‌తో కూడిన సిట్ నివేదికను ముందుగా కోర్టు పరిశీలిస్తుందని, అనంతరం దాన్ని కేసులోని సంబంధిత పక్షాలతో పంచుకోవాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం తెలిపింది. దర్యాప్తు నాణ్యత, పారదర్శకతను మెరుగుపరిచేందుకు పిటిషనర్లు, ఇతర ప్రజాహిత వ్యక్తులు ఇచ్చే సూచనలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సిట్‌కు కోర్టు సూచించింది.

విద్యార్థులపై ఏకే-47తో కాల్పుల ఘటన..
సుప్రీంకోర్టులో బిహార్ ప్రభుత్వం అఫిడవిట్..



బిహార్: నీట్-యూజీ పేపర్ లీక్ నిరసనల్లో విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడం నిజమేనని సుప్రీంకోర్టుకు బిహార్ ప్రభుత్వం తెలిపింది. జులై 25న సివాన్‌లో జరిగిన ఈ కాల్పుల్లో ఎవరూ తీవ్రంగా గాయపడలేదని స్పష్టం చేసింది. ఆందోళనకారుల మధ్య కానిస్టేబుల్ చిక్కుకుపోవడంతో ఏకే-47తో కాల్పులు జరపాల్సి వచ్చిందని కోర్టు దృష్టికి తెచ్చింది. ఈ మేరకు అఫిడవిట్ ద్వారా సుప్రీంకోర్టుకు కీలక విషయాలను వెల్లడించింది.ఈ సందర్భంగా జులై 25న నిరసనల్లో సివాన్‌లోని జేపీ చౌక్ వద్ద నిరసనకారుల మధ్య కానిస్టేబుల్ అభిషేక్ కుమార్ చిక్కుకున్నాడని బిహార్ ప్రభుత్వం పేర్కొంది. వారి నుంచి తప్పించుకునేందుకు కానిస్టేబుల్ ఏకే-47తో గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాడని తెలిపింది. మరోవైపు, నిరసనకారులను చెదరగొట్టేందుకు హతి చౌక్ సమీపంలో అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ నిలేశ్ కుమార్ సింగ్ కూడా 9ఎంఎం పిస్టల్‌తో రెండు రౌండ్లు కాల్పులు జరిపారని చెప్పుకొచ్చింది. పోలీసుల చర్యలో ముగ్గురు ఆందోళనకారులకు చిన్నపాటి తుపాకీ గాయాలయ్యాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, వారు ఏకే-47 బుల్లెట్లతో గాయపడలేదని తేల్చిచెప్పింది. అలాగే, కానిస్టేబుల్ కాల్పులు జరిపిన ప్రదేశంలో ఎవరూ గాయపడలేదని పేర్కొంది.మరోవైపు, కానిస్టేబుల్ అభిషేక్ కుమార్‌ను సస్పెండ్ చేశామని, అతను శాఖాపరమైన విచారణను ఎదుర్కొంటున్నాడని అఫిడవిట్‌లో బిహార్ ప్రభుత్వం తెలిపింది. ఆరోజు భద్రతా దళాలు సంయమనం పాటించాయని.. నిరసనకారులకు ఎలాంటి హాని కలిగించేందుకు ప్రయత్నించలేదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులపై విపరీతమైన బలప్రయోగం చేయలేదనీ వివరించింది. ప్రభుత్వ ఆస్తుల నష్టం, అధికారులపై దాడులకు నిరసనల్లో చేరిన అసాంఘిక శక్తులే కారణమని ప్రభుత్వం ఆరోపించింది. అలాగే నిరసనలకు సంబంధించిన జిల్లాల వారీ వివరాలనూ సుప్రీంకోర్టుకు సమర్పించింది.కాగా, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఉద్యమం సందర్భంగా విద్యార్థులపై పోలీసులు దురాగతాలకు పాల్పడ్డారని ఆగస్టు 17న ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనికి ప్రతిస్పందనగా బిహార్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.

కరుణానిధిపై వివాదం.. మంత్రి తరపున క్షమాపణ చెప్పిన సీఎం విజయ్..

మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అగ్రనేత కరుణానిధిని తమిళనాడు అసెంబ్లీలో గౌరవపూర్వకంగా సంబోధించకపోవడం వివాదానికి దారితీసింది. అటవీ శాఖ మంత్రి రంజిత్ కుమార్, కరుణానిధి పేరును ఎలాంటి గౌరవపూర్వక బిరుదు లేకుండా ప్రస్తావించడంతో ప్రతిపక్ష డీఎంకే సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వెంటనే జోక్యం చేసుకుని మంత్రి తరఫున క్షమాపణలు చెప్పారుఆరోగ్య, రెవెన్యూ శాఖల పద్దులపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గత ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బు పంపిణీ జరిగిన తీరును ప్రస్తావిస్తూ మంత్రి రంజిత్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా కాంచీపురం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఒక్కో ఓటుకు రూ.1,500 వరకు పంపిణీ చేశారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఓట్ల కోసం డబ్బు పంపిణీ చేయకుండానే అధికారంలోకి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు గత ఎన్నికల వ్యూహాలను వివరిస్తున్న సమయంలో ఆయన మాజీ ముఖ్యమంత్రి కరుణానిధిని కేవలం 'కరుణానిధి' అని మాత్రమే సంబోధించారు. సాధారణంగా తమిళనాడు అసెంబ్లీలో కరుణానిధిని కలైంజర్ లేదా మాజీ ముఖ్యమంత్రి వంటి గౌరవపూర్వక పదాలతో ప్రస్తావిస్తుంటారు. మంత్రి వ్యాఖ్యలపై డీఎంకే సభ్యులు వెంటనే తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కేకేఎస్ఆర్ రామచంద్రన్ నేతృత్వంలో పలువురు డీఎంకే సభ్యులు అభ్యంతరం తెలిపారు. దీంతో అసెంబ్లీలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది పరిస్థితి మరింత తీవ్రం కాకుండా ముఖ్యమంత్రి విజయ్ వెంటనే జోక్యం చేసుకున్నారు. మంత్రి వ్యాఖ్యలు తగిన విధంగా లేవని అంగీకరించిన విజయ్, ఆయన తరఫున తాను క్షమాపణలు చెబుతున్నానని స్పష్టం చేశారు. దీంతో సభలో నెలకొన్న ఉద్రిక్తత కొంత సద్దుమణిగింది.



ధరణి పోయినా.. ప్రభుత్వ భూములు లాక్కొనే ధోరణి మారలేదు: ఈటల



హైదరాబాద్: ప్రభుత్వమే లేఔట్లు వేసి..అమ్మిన భూములను నిషేధిత జాబితాలో చేర్చారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆరోపించారు. 22ఎలో చేర్చిన భూముల్లో కొన్ని ప్రభుత్వమే ప్రజలకు ఇచ్చిందని, కొన్ని భూములను ప్రభుత్వమే పరిశ్రమల కోసం ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్నారని, గతంలో మాజీ సిఎం కెసిఆర్ చేసిన దానికంటే.. సిఎం రేవంత్ రెడ్డి రెండడుగులు ముందుకెళ్లారని ఈటల రాజేందర్ విమర్శించారు. పేదల నుంచి భూములు లాక్కుని భూమాఫియాకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని, ధరణి పోయినా.. ప్రభుత్వం భూములు లాక్కొనే ధోరణి మారలేదని ఈటల రాజేందర్ మండిపడ్డారు. కెసిఆర్ కట్టబెట్టిన భూములను రేవంత్ రెడ్డి సర్కార్ సెటిల్ మెంట్ చేసుకుంటోందని, కొహెడలో 70 ఏళ్ల క్రితం పట్టాలు ఇచ్చిన భూములను ఇటీవల లాక్కున్నారని ధ్వజమెత్తారు. అసైన్డ్ భూములకు కూడా పట్టా భూములకు ఇచ్చినట్లే పరిహారం ఇవ్వాలని ఈటల కోరారు. ఈ ప్రభుత్వం అసైన్డ్ భూములకు ఏమీ చెల్లించకుండా లాక్కుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమికి పరిహారం ఎందుకు చెల్లించాలని అంటున్నారని, హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాలను అక్రమంగా లాక్కుంటున్నారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రివర్గంలో కేవలం ముగ్గురే బిసిలు ఉండటం సామాజిక న్యాయమా?: కవిత



హైదరాబాద్: సామాజిక న్యాయం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వ సలహాదారుల విషయంలో నియామకాల్లోనూ వివక్ష చూపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో కేవలం ముగ్గురే బిసిలు ఉండటం సామాజిక న్యాయమా? అని కవిత ప్రశ్నించారు. ఆర్టిఐ కమిషనర్లలో ఒక్క బిసికి కూడా చోటు కల్పించలేదని, మంత్రుల కుటుంబ సభ్యులు, రాజ్యాంగేతర శక్తులు రాష్ట్ర పాలనను శాసిస్తున్నాయని కవిత విమర్శించారు. 22ఎను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నేతలు భూదోపిడీకి పాల్పడుతున్నారని, ఎస్సిలు, బిసిల నుంచి 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటోందని మండిపడ్డారు. ధరణి, భూభారతి రికార్డులను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని కవిత ధ్వజమెత్తారు.

ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పునఃప్రారంభం

హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల్లో 2026?27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం తిరిగి ప్రారంభించింది. అభ్యర్థుల నుంచి వచ్చిన పలు అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు మరో అవకాశం కల్పించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ తెలిపారు. నీట్ యూజీ?2026లో నిర్ణీత కటాఫ్ స్కోర్ లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించి అర్హత పొందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ ఆగస్టు 18 మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆగస్టు 20 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఇప్పటికే తమ దరఖాస్తులను సమర్పించిన అభ్యర్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని యూనివర్సిటీ స్పష్టం చేసింది. అభ్యర్థులు ఇతర వివరాల కోసం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్, ప్రాస్పెక్టస్‌ను పరిశీలించాలని సూచించింది.



లోకల్ బాడీ ఎన్నికల ఫీవర్

విజయవాడ, ఆగస్టు 18 ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలయ్యే అవకాశం ఉండటంతో రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ఇప్పటికే ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలను ఏ విధానంలో నిర్వహించాలనే అంశం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈవీఎంల కంటే బ్యాలెట్ పేపర్ విధానానికే ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.స్థానిక ఎన్నికలకు అవసరమైన స్థాయిలో ఈవీఎంలు అందుబాటులో లేకపోవడం బ్యాలెట్ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. బ్యాలెట్ విధానంలో ఓటరు అభ్యర్థుల గుర్తులు, పేర్లను చూసి తనకు నచ్చిన వ్యక్తికి ఓటు వేయాల్సి ఉంటుంది. అందువల్ల అభ్యర్థి వ్యక్తిగత పరిచయం, గ్రామంలో చేసిన పని, స్థానిక సమస్యలపై అవగాహన వంటి అంశాలకు ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ఓటింగ్ విధానం ఒక్కటే ఎన్నికల ఫలితాలను నిర్ణయించదు. ప్రజల అభిప్రాయం, అభ్యర్థుల బలం, పార్టీ సంస్థాగత సామర్థ్యం, స్థానిక సమస్యలు వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి, తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమికి మధ్య పోటీపై ఆసక్తి నెలకొంది. బ్యాలెట్ విధానం తమకు అనుకూలంగా ఉంటుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నట్లు రాజకీయ చర్చల్లో వినిపిస్తోంది. అయితే గ్రామస్థాయిలో ఓటర్లు తమ ప్రాంతానికి ఎవరు మెరుగైన సేవలు అందించగలరనే విషయాన్ని ప్రధానంగా పరిశీలించే అవకాశం ఉంది.కూటమి విషయానికి వస్తే సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి పెడుతోందనే ప్రచారం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా స్థానిక రాజకీయాలపై ప్రభావం చూపవచ్చనే అంచనాలు ఉన్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య కూటమి సమన్వయం కూడా ఎన్నికల సమయంలో కీలకంగా మారవచ్చు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, సాగునీరు, విద్య, ఉపాధి వంటి స్థానిక అవసరాలపై ప్రజల దృష్టి ఉంటుంది. ప్రభుత్వం చేపట్టిన పనులు తమ ప్రాంతానికి ఎంతవరకు ఉపయోగపడ్డాయో ఓటర్లు అంచనా వేసే అవకాశం ఉంది. అదే సమయంలో స్థానిక అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ఠ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల బ్యాలెట్ విధానం అమలైతే ఒక పార్టీకి స్వయంచాలకంగా ప్రయోజనం కలుగుతుందని చెప్పడం కష్టం. ఎన్నికల ఫలితాలను నిర్ణయించేది చివరకు ప్రజల తీర్పే. గ్రామస్థాయిలో తమకు దగ్గరగా ఉన్న సమస్యలను ఎవరు పరిష్కరిస్తారనే అంశమే ఓటర్ల నిర్ణయంపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో రాబోయే స్థానిక ఎన్నికలలో ఏ పార్టీ గెలుస్తుంది అన్న విషయం పై సర్వత్ర ఉత్కంఠత నెలకొంది..

మాజీ మంత్రి కుమారుడికి పెళ్లి ఇష్టం లేదా..

సోషల్ మీడియాలో వైరల్!

విజయవాడ, ఆగస్టు 18 వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబంపై సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ కుటుంబ వ్యవహారం కాస్త రచ్చకు దారితీసింది. ఆ కుటుంబ సభ్యులు 11 మందిపై పోలీసులు కేసు నమోదు కూడా చేశారు. ఒకవైపు ఈ కేసు విచారణ కొనసాగుతుండగా.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తిగత వ్యవహారం సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. ఆ కుటుంబ సభ్యుల మధ్య జరిగిన సంభాషణకు సంబంధించి వీడియో వైరల్ అవుతోంది. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడికి ఇష్టం లేని పెళ్లి చేశారని వెలుగు చూస్తోంది ఆ వీడియోలో. ఏకంగా జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనకు ఈ పెళ్లి ఇష్టం లేదన్నట్టు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. అనవసరంగా తనను ఒత్తిడి చేసి పెళ్లి చేయించారని ఆయన మాట్లాడుతున్న అంశాలకు సంబంధించి వీడియో వైరల్ అవుతోంది.మొన్న మధ్యన మాజీమంత్రి జోగి రమేష్ కుటుంబం పై ఆయన కోడలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తన అత్తవారు ఇంట తనకు మానసికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. తీవ్రంగా హింసిస్తున్నారని.. గృహ హింసకు పాల్పడ్డారని.. ఒకటి రెండుసార్లు హత్య ప్రయత్నం చేశారని ఆమె ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే జోగి రమేష్ మాజీ మంత్రి కావడం.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కావడం తీవ్ర చర్చకు దారితీసింది. పైగా ఆమె తెలంగాణకు చెందిన యువతి కావడంతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది ఈ ఘటన. అయితే దీనిని రాజకీయ కుట్రగా అభివర్ణించారు జోగి రమేష్ కుటుంబ సభ్యులు. కానీ గత కొంతకాలంగా జరుగుతున్న వ్యవహారాలతోనే బాధితురాలు బయటకు వచ్చినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కేవలం జోగి రమేష్ కుటుంబ సభ్యులు మాత్రమే కాదు సమీప బంధువులు 11 మంది తనపై వేధింపులకు గురి చేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే తాజాగా ఈ ఘటనకు సంబంధించి నిందితుల్లో ఒకడైన జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని.. కుటుంబ సభ్యుల బలవంతంగా ఈ పెళ్లికి ఒప్పించారని చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది. అయితే ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదైన తర్వాత జోగి రమేష్ కోడలి కుటుంబ సభ్యులకు జరిగిన చర్చలు బయటకు వచ్చాయి. అసలు తనకు ఈ వివాహం ఇష్టం లేదని.. అర్ధరాత్రి దాటిన తర్వాత వేకువ జాము వరకు తనకు వైట్ వాష్ చేశారని.. బలవంతంగా ఒప్పించారంటూ జోగి రమేష్ కుమారుడు రాజీవ్ తండ్రి పై తిరగబడుతున్న వీడియోలకు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు బయటకు వచ్చాయి.. అయితే ఆ కుటుంబంలో అంతర్గతంగా జరిగిన చర్చలు బయటకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే సొంత కుటుంబ సభ్యులే ఈ వీడియో లిఫ్ట్ చేశారని అర్థం అవుతోంది. కాగా ఈ సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

అప్పన్నసేవలో బీజేపీ చీఫ్ నితిన నబిన్

సింహాచలం,భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. అధ్యక్షుడు నితిన్ అభిన్ తో పాటు, రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు దర్శనం చేసుకున్నారు. వారికి అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. నితిన్ నబిన్ గర్భగుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కప్ప స్తంభం ఆలింగణం, వేద ఆశీర్వచనం జరిగిన తరువాత ఈవో అయనను అప్పన్న జ్ఞాపిక, శాలువాతో సన్మానించారు.

చంద్రుడిపై శాశ్వత అడుగులు

విజయవాడ, ఆగస్టు 18 చంద్రుడిపై మనిషి ఎక్కువకాలం నివసించగలడా? అక్కడే ఉండి పరిశోధనలు చేయడం, అవసరమైన వనరులను వినియోగించుకోవడం సాధ్యమేనా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతుకుతూ అమెరికా అంతరిక్ష సంస్థ కీలక ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో దశలవారీగా ఏర్పాటు చేసి, భవిష్యత్‌లో అక్కడ దీర్ఘకాలిక మానవ ఉనికికి పునాది వేయాలని నాసా లక్ష్యంగా పెట్టుకుంది. నాసా ప్రస్తుత ప్రణాళిక ప్రకారం 2029-32 మధ్య ప్రారంభ నివాస సదుపాయాలను ఏర్పాటు చేసి, 2032 తర్వాత చంద్రుడిపై నిరంతర మానవ కార్యకలాపాలను విస్తరించనుంది చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయడం అంత సులభమైన విషయం కాదు. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, రేడియేషన్, చంద్ర రాత్రుల్లో విద్యుత్ కొరత, భూమి నుంచి దూరం వంటి సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే రోవర్లు, ల్యాండర్లు, డ్రోన్లు, విద్యుత్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నివాస మాడ్యూళ్లను దశలవారీగా చంద్రుడిపైకి పంపి వాటి పనితీరును పరీక్షించాలని నాసా భావిస్తోంది.మూన్ బేస్‌కు చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి ప్రధాన కారణం అక్కడి ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు. శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో నీటి మంచు ఉండే అవకాశం ఉంది. నీటిని భవిష్యత్‌లో తాగునీరు, ఆక్సిజన్, హైడ్రోజన్ వంటి వనరుల కోసం ఉపయోగించగలిగితే చంద్రుడిపై దీర్ఘకాలిక మానవ నివాసానికి అది కీలకంగా మారుతుంది.ఇక్కడే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పరిశోధనలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. చంద్రయాన్-2లోని పరికరం చంద్రుడి ధ్రువ ప్రాంతాలను రాడార్ ద్వారా అధ్యయనం చేసింది. 2026లో ఇస్రో వెల్లడించిన తాజా పరిశోధన ప్రకారం.. చంద్రుడి దక్షిణ ధ్రువంలోని కొన్ని శాశ్వత నీడ ప్రాంతాల్లోని నాలుగు క్రేటర్ల అడుగుభాగాల్లో ఉపరితలానికి దిగువన నీటి మంచు ఉండే అవకాశాన్ని రాడార్ పరిశీలనలు సూచించాయి. చంద్రయాన్-2 డేటా ఆధారంగా ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రుడి ధ్రువ ప్రాంతాల్లో నీటి మంచు, ఉపరితల స్వభావం, ఇతర భౌతిక లక్షణాలకు సంబంధించిన కీలక డేటాను రూపొందించారు. భవిష్యత్ చంద్ర మిషన్ల ల్యాండింగ్ ప్రాంతాల ఎంపికకు ఈ సమాచారం ఉపయోగపడే అవకాశం ఉంది.నాసా ప్రణాళిక ప్రకారం తొలి దశలో రోవర్లు, ల్యాండర్లు, ఇతర రోబోటిక్ వ్యవస్థలు చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని పరిశీలిస్తాయి. అనంతరం 2029 నుంచి సెమీ-పర్మినెంట్ మౌలిక సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నివాస సదుపాయాల ఏర్పాటు ప్రారంభమవుతుంది. ఈ దశలో భారీ మొత్తంలో కార్గోను చంద్రుడిపైకి పంపేందుకు అనేక ల్యాండర్ మిషన్లను ఉపయోగించనున్నారు2032 తర్వాతి దశలో మాత్రం లక్ష్యం మరింత పెద్దది. వ్యోమగాములు చంద్రుడిపై ఎక్కువకాలం నివసించి పనిచేసేలా సెమీ-పర్మినెంట్ హ్యాబిటేషన్ మాడ్యూళ్లు, దీర్ఘకాలిక విద్యుత్ వ్యవస్థలు, ప్రెషరైజ్డ్ రోవర్లు, నిరంతర సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నాసా భావిస్తోంది. ఈ మూన్ బేస్ భవిష్యత్‌లో అంగారకుడి వంటి సుదూర గ్రహాల మిషన్లకు శిక్షణ, పరిశోధన, సాంకేతిక పరీక్షల కేంద్రంగా ఉపయోగపడే అవకాశం ఉంది.అయితే ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి. ప్రస్తుతం నాసా అధికారిక ప్రణాళికలో 2027లో ఆర్టెమిస్-3 ద్వారా నేరుగా చంద్రుడిపై మానవులు దిగడం కాకుండా, ఆ మిషన్‌ను భూమి కక్ష్యలో కీలక వ్యవస్థల పరీక్షలకు ఉపయోగించనున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి తొలి ప్రణాళికాబద్ధమైన మానవ ల్యాండింగ్ ఆర్టెమిస్-4తో 2028లో జరగనుంది.చంద్రుడిపై మానవాళి దీర్ఘకాలిక ఉనికికి అడుగులు పడుతున్న వేళ.. ఇస్రో అందిస్తున్న చంద్ర ధ్రువ ప్రాంత డేటా, నీటి మంచిపై పరిశోధనలు, భవిష్యత్ చంద్ర మిషన్లకు భారత్ కీలక భాగస్వామిగా నిలిచే అవకాశాన్ని పెంచుతున్నాయి. చంద్రుడిపై మొదలయ్యే ఈ కొత్త అధ్యాయం.. చివరికి అంగారకుడిపై మనిషి అడుగుపెట్టే ప్రయాణానికి మరో పెద్ద మెట్టుగా మారనుంది.

రైతు భూమికి భరోసా ఇవ్వని రెవెన్యూ యంత్రాంగం.

2009 వరదల అనంతరం పునరావాసం కోసం భూసేకరణ.
తప్పులతడకగా పరిహార జాబితా..
రైతుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
కోర్టు ఆదేశాలున్నా భూమిలో కొలతలు ఎలా వేశారు?
అధికారుల తీరుపై రైతు ఆవేదన

సి.బెలగల్, ఆగస్టు 18:అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఓ రైతు తన భూమి హక్కుల కోసం ఏళ్ల తరబడి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు భూసేకరణకు సంబంధించిన రికార్డులు, పరిహారం చెల్లింపులు, పట్టాదారు పాసుపుస్తకంలో నమోదైన వివరాలు ఉండగా.. మరోవైపు పరిహార జాబితాలో చోటుచేసుకున్న తప్పిదాలు, తదనంతరం కొందరు వ్యక్తులు చేస్తున్న ఒత్తిళ్లతో రైతు కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బాధిత రైతు వాపోతున్నారు. కోర్టును ఆశ్రయించి భూమిపై హక్కుకు సంబంధించి ఆదేశాలు పొందినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. సి.బెలగల్ మండల పరిధిలోని తిమ్మం దొడ్డి గ్రామం 2009 సంవత్సరంలో వచ్చిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయింది. గ్రామంలో అనేక ఇళ్లు దెబ్బతినడంతో అప్పటి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కొందరు రైతుల నుంచి సుమారు 17.50 ఎకరాల భూమిని భూసేకరణ ద్వారా తీసుకుని, ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో పునరావాస గృహాల నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. అనంతరం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఇళ్లను కేటాయించినట్లు సమాచారం.ఈ భూసేకరణలో భాగంగా గొల్ల వీరభద్రుడు, గొల్ల పెద్ద రాముడు కుటుంబాలకు వారసత్వంగా వచ్చిన భూమిలోని సర్వే నంబర్లు 131, 167లకు సంబంధించిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పరిహారం చెల్లించినట్లు బాధిత రైతు చెబుతున్నారు. అంతేకాకుండా

నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయింపునకు అనుమతి లేదు

అసెంబ్లీలో స్పష్టత ఇచ్చిన మంత్రి నారాయణ
ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రశ్నకు సమాధానం

అమరావతి (అసెంబ్లీ): అమరావతిలో అమలులో ఉన్న భూకేటాయింపు నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు భూములు కేటాయించే అవకాశం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు అమరావతిలో భూమి కేటాయింపు అంశంపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి సమాధానం ఇచ్చారు.బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తమ స్టేట్ ఆఫీస్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం అమరావతిలో ఐదు ఎకరాల భూమిని కోరుతూ సీఆర్డీఏకు దరఖాస్తు చేసిందని మంత్రి తెలిపారు. అయితే అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆ భూమిని కేటాయించే అవకాశం లేకపోవడంతో అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు 2024 నవంబర్ 25న ఇచ్చిన ఆదేశాల ఆధారంగా అమరావతిలో భూముల కేటాయింపునకు సంబంధించిన రూల్స్, రెగ్యులేషన్స్ రూపొందించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. భూముల కేటాయింపునకు సంబంధించి ఆరు రకాల మోడల్స్‌తో రూల్స్, ఐదు రకాల మోడల్స్‌తో రెగ్యులేషన్స్ రూపొందించామని వివరించారు. ఈ రూల్స్, రెగ్యులేషన్స్ ఆధారంగానే అమరావతిలో భూముల కేటాయింపు జరుగుతోందన్నారు.2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 228లోని అమరావతి భూకేటాయింపు నియమావళి రూల్ 5 ప్రకారం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించే అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా 2017 జూన్ 15న జారీ చేసిన జీవో నంబర్ 229లోని అమరావతి భూకేటాయింపు నిబంధనావళి క్లాజ్ 6.5 ప్రకారం కూడా భూమి కేటాయింపు సాధ్యం కాదని తెలిపారు.ఆయా నిబంధనల ప్రకారం నామినేషన్ లేదా దరఖాస్తు ప్రాతిపదికన ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూమి కేటాయించేందుకు అనుమతి లేదని మంత్రి పేర్కొన్నారు. అందువల్ల నిబంధనలకు అనుగుణంగానే బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగా కాంట్రాక్టర్లకు దాదాపు రూ.3 వేల కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఫైనాన్స్ శాఖ ఇప్పటికే మెజారిటీ పెండింగ్ బిల్లులను చెల్లించిందని మంత్రి తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వీలైనంత త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.మిగిలిన బిల్లుల విషయంలో ఫైనాన్షియల్ ఫీజిబిలిటీని పరిశీలించిన అనంతరం వాటిని కూడా చెల్లించే చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

తిరుపతి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ సోదాలు..

రూ.2.48 లక్షల నగదు స్వాధీనం

తిరుపతి , తిరుపతిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బందితో కార్యాలయానికి చేరుకుని సోదాలు చేపట్టారు. దీంతో సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లలో కలకలం రేగింది. కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు లెక్కల్లో చూపని రూ.2.48 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదు వివరాలకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీదేవిని విచారించారు. నగదుతోపాటు కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ రికార్డులను, సంబంధిత దస్తావేజులను, నగదు లావాదేవీలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఏసీబీ తనిఖీలు కొనసాగుతుండడంతో కార్యాలయానికి వచ్చిన డాక్యుమెంట్ రైటర్లు ఆందోళనకు గురయ్యారు. దీంతో వీరిని కూడా విచారిస్తున్నట్టు సమాచారం. డీఎస్పీ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ అవినీతి ఫిర్యాదులు రావడంతో తనిఖీలు జరిపామన్నారు. అన్ అకౌంటెడ్‌గా ఉన్న రూ2.48లక్షలను స్వాధీనం చేసుకున్నామని, సోమవారం జరిగిన 42 రిజిస్ట్రేషన్లను కూడా పరిశీలిస్తున్నామన్నారు

శ్రీసిటీలో దొంగల హల్‌చల్‌కు చెక్.. చోరీ యత్నం భగ్నం

శ్రీసిటీ, ఆగస్టు 18: శ్రీసిటీలో చోరీకి పాల్పడేందుకు ప్రయత్నించిన దుండగుల యత్నాన్ని భద్రతా సిబ్బంది, పోలీసులు సమర్థవంతంగా అడ్డుకున్నారు. ఆగస్టు 17వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో కోల్డ్‌మన్ కంపెనీ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది.గస్తీలో ఉన్న శ్రీసిటీ భద్రతా సిబ్బందికి కంపెనీ వద్ద అనుమానాస్పద కదలికలు కనిపించడంతో వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న శ్రీసిటీ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రియాంక పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. పోలీసుల రాకను గమనించిన నిందితులు స్విఫ్ట్ డిజైర్ కారులో పరారయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, శ్రీసిటీ గస్తీ బృందం కారును వెంబడించింది. కడూరు క్రాస్ సమీపంలో కారును వదిలేసి నిందితులు పరారయ్యారు. పోలీసులు కారును స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శ్రీసిటీ డీఎస్పీ బి.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. చోరీ యత్నంపై కేసు దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను గుర్తించి త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

ఎద్దులదొడ్డి గ్రామంలో పాలం పిలుస్తోంది కార్యక్రమం

తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దులదొడ్డి గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు ఎల్నినో ప్రభావం గురించి రైతులకు తెలియజేశారు.పొలాలలో పంటలు బెట్టను తట్టుకోవాలంటే పంటల పైన పొటాషియం నైట్రేట్ స్ప్రే చేసుకోవాలని వారు రైతులకు సూచించారు.అలాగే ఇంకా ఎవరైనా ఇన్సూరెన్స్ కట్టని యెడల మీసేవ యందు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని తెలియజేశారు.ఇన్సూరెన్స్ కట్టిన ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకుని రైతు సేవ కేంద్రంకు వెళ్లి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని వారు తెలియజేశారు.ఈ కేవైసీ పూర్తి చేయని ఎడల ఇన్సూరెన్స్ వర్తించవని వారు రైతులకు సూచించారు.మన మండలంలో మొత్తం 69 వేల ఎకరాలు వంట సాగు అవుతుందని,అందులో 35 వేల ఎకరాల పంట నమోదు జరిగిందని, రైతు సేవ కేంద్రాల యందు యూరియా పుష్కలంగా లభిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ,వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పవర్ : ఆగష్టు -18: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు, ప్రజా నాయకుడు అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారికి ఘన సన్మానం. పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు



తెలంగాణ పవర్ న్యూస్ హయత్ నగర్ డివిజన్ ఎల్బీనగర్ ఆగస్టు: ఉమ్మడి హయత్ నగర్ డివిజన్‌లోని సూర్య నగర్ కాలనీ-1 మరియు సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ అభివృద్ధి ప్రధాత కళ్లెం నవజీవన్ రెడ్డి గారిని. గత ఐదు సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి విశేష కృషి చేయడంతో పాటు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు కాలనీవాసులు గజమాలతో ఘనంగా సన్మానించారు.

కాలనీ వాసులు మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాలుగా కళ్లెం నవజీవన్ రెడ్డి గారు ప్రజల కోసం అందుబాటులో ఉంటూ, కాలనీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ముందుండి పనిచేశారని రానున్న రోజుల్లో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన హయత్ నగర్ డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం, డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశానని అన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని, రానున్న రోజుల్లో కూడా ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని తెలిపారు.

అదేవిధంగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో వద్ద ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా 376 వ జయంతి వేడుకలను నిర్వహించారు ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ సమాజంలో సమానత్వం ఆత్మ గౌరవం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సూర్య నగర్ కాలనీ ఈస్ట్ అధ్యక్షులు ఐతగౌని యాదగిరి గౌడ్,సూర్య నగర్ కాలనీ -1(వెస్ట్) అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు యాదగిరి రెడ్డి, దశరథ రెడ్డి, యాదగిరి చారి, చంద్రారెడ్డి, విజయ్, రాజ వర్ధన్ రెడ్డి, సంపత్, జ్యోతిశ్వర్ గౌడ్, అమృతా రెడ్డి, రామలింగాచారి, వెంకట్ రెడ్డి , కోటి నాయక్, చక్రవర్తి గౌడ్ జిల్లా మహిళా నాయకులు పార్వతి అరుణ్ అభిలాష్ గౌడ్ గోవిందా చారి రమణ యువత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బాలరాజ్

మెదక్ ప్రతినిధి, ఆగస్టు 18 (తెలంగాణ పవర్): పాపన్నపేట మండల ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నామాపూర్ ఉపసర్పంచ్, నూతన మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు రోడ్డ బాలరాజ్ తెలిపారు. మంగళవారం ఏడుపాయలలో మండల ఉపసర్పంచుల ఫోరం ఎన్నికలు నిర్వహించారు.
తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలమాకుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు వెల్మకాన్నే అనిల్ కుమార్ సమక్షంలో పాపన్నపేట మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా రోడ్డ బాలరాజ్, ఉపాధ్యక్షులుగా: సలీం రేష్మ, పత్రి సాయిలు, అనిత కృష్ణ, కోశాధికారిగా తోట్ల నిఖిత ప్రశాంత్. ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు దత్త



అర్ధరాత్రి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు.

మారెళ్ళపాడు పనులు పర్యవేక్షణ.
త్వరితగతిన రైతులకు నీళ్ళువ్వటమే ప్రభుత్వ లక్ష్యం.
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పవర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మారెళ్ళపాడు పనుల పురోగతిని పరిశీలించేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం అర్ధరాత్రి సుమారు 12-00 గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. పనుల పురోగతిని పరిశీలించారు.వీలైనంత త్వరగా తుమ్మలచెరువు కు గోదావరి నీళ్లు తరలించేందుకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి పగలు రెండు షిఫ్టుల్లో పనులు నిర్వహించేందుకు గతంలోనే అధికారులను ఆదేశించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పనులు ఆపవద్దని, నాలుగైదు రోజుల్లో పనులు పూర్తిచేయాలని ఆలస్యాన్ని ఉపేక్షించేది లేదని అవసరమైతే పనులు పూర్తయ్యేవరకు పగలూ రాత్రి ఇక్కడే ఉంటానని తెలిపారు. నెలాఖరులోగా మారెళ్ళపాడు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేసి తీరతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు వూసా అనిల్ కుమార్, అధికారులు శ్రీనివాస్, ఇతర అధికారులు, కోలా శశికాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.


జగ్గాసాగర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ కమిటీల ఏర్పాటు - సెప్టెంబర్ 9 జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పిలుపు



మెట్‌పల్లి, ఆగస్టు 18 (తెలంగాణ పవర్):: సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు దూమల గంగారం మాదిగ, జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ తెలిపారు. మంగళవారం జగ్గాసాగర్ గ్రామంలో మాదిగ సంఘ పెద్దలు, సభ్యులతో సమావేశం నిర్వహించి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే ఉద్యమ లక్ష్యమని పేర్కొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమాజంలోని పేద కుటుంబాల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేసి అన్ని వర్గాల పేదలకు న్యాయం జరిగేలా కృషి చేశారని తెలిపారు. పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఎమ్మార్పీఎస్ ధ్యేయమని అన్నారు. రాబోయే రోజుల్లో సామాజిక, ఆర్థిక అసమానతలపై మరింత బలమైన ఉద్యమాలకు మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే మాదిగ జాతి సామాజిక ఉద్యమానికి దిక్సూచిగా నిలిచే విధంగా సంఘటితంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు గొర్రె అంజయ్య, బొల్లెగుంట గంగాధర్, జిల్లా నాయకులు బోనగిరి కిషన్, ఇబ్రహీంపట్నం మండల ఇన్‌చార్జి బంగారి హరిదాస్, కొత్తూరి రాజేశ్వర్, బొల్లె నడిపి రాజం, గొర్రె సురేష్, టప్ప రాజేశ్వర్, గొర్రె శంకర్, బొల్లె సురేష్, గొర్రె పెద్ద సురేష్, బొల్లె గంగ నరసయ్య, సుద్దాల విజయ్, మోర్తాడ్ చిన్న నరసయ్య, మోర్తాడ్ విజయ, బొల్లె సుశీల, జాగర్ల లత, బొల్లె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

తెలంగాణ పవర్ న్యూస్ ఎల్బీనగర్ డివిజన్ ఆగస్టు: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు జన హృదయనేత దీవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్.బి.నగర్ కూడలి వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా 376 వ జయంతి వేడుకలను నిర్వహించారు .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప యోధుడు.బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.సామాజిక సమానత్వం,ప్రజల స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.అణగారిన వర్గాల కోసం ఆయన చూపిన ధైర్యం,త్యాగం చిరస్మరణీయం.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,మహేష్ రెడ్డి నాయకులు యువత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు ఐటీఐ-ఏటీసీ విద్యార్థుల నూతన ఆవిష్కరణలు అభినందనీయం

పార్థసారథి, స్ఫూర్తి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను కమర్షియల్ వెహికల్స్‌గా అభివృద్ధికి సహకారం
త్వరలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో యువ రైతుల కోసం వ్యవసాయ కోర్సులు
మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 18 తెలంగాణ పవర్ : మణుగూరు ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీ విద్యార్థుల నూతన ఆవిష్కరణల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి, ముందుగా విద్యార్థులు రూపొందించిన నూతన ఎలక్ట్రిక్ వాహనాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు పార్థసారథి, స్ఫూర్తి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను మంత్రి పరిశీలించి, పాత వాహనాల నుంచి విడిభాగాలను సేకరించి వాటిని పునర్వినియోగం చేస్తూ ఎలక్ట్రిక్ వాహనాలను ఏ విధంగా రూపొందించారు, తయారీలో ఉపయోగించిన సాంకేతిక విధానం, వాహనాల పనితీరు తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఐటీఐ--ఏటీసీ విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా రూపొందించిన వివిధ నూతన పరికరాలను కూడా మంత్రి పరిశీలించి విద్యార్థులను అభినందించారు.మణుగూరు వంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన విద్యార్థులు తమ సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేయడం అభినందనీయమని మంత్రి అన్నారు. పార్థసారథి, స్ఫూర్తి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు రాష్ట్రంలోని ఇతర ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు రోల్ మోడల్‌గా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సాంకేతికంగా అభివృద్ధి చేసి కమర్షియల్ వెహికల్స్‌గా రూపొందించేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. విద్యార్థుల ఆవిష్కరణలు కేవలం ప్రాజెక్టులకే పరిమితం కాకుండా మార్కెట్‌లో ఉపయోగపడే ఉత్పత్తులుగా రూపుదిద్దుకునేలా పరిశ్రమల సహకారంతో అవసరమైన అవకాశాలను కల్పిస్తామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను టాటా సంస్థతో కలిసి అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. టాటా సంస్థ తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ఈ సాంకేతిక కేంద్రాల అభివృద్ధికి సహకరిస్తోందన్నారు. పాత ఐటీఐల్లో కొనసాగుతున్న సంప్రదాయ కోర్సులతో పాటు పరిశ్రమలకు ప్రస్తుతం అవసరమైన ఆధునిక సాంకేతిక కోర్సులను ఏటీసీల్లో ప్రవేశపెడుతున్నామని చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మణుగూరు ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు టాటా సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సుమారు 100 మంది విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టాటా సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు.

రాష్ట్రంలోని 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల విద్యార్థుల మధ్య ఇన్నోవేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అత్యుత్తమ ఆవిష్కరణలు చేసే విద్యార్థులను గుర్తించి రాష్ట్రస్థాయిలో పోటీ నిర్వహిస్తామని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మణుగూరు విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు ఇలాంటి ఇన్నోవేషన్‌కు మంచి ఉదాహరణ అని అన్నారు.

త్వరలోనే మారుమూల గిరిజన ప్రాంతాల్లో యువత, యువ రైతుల కోసం వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతిక కోర్సులను కూడా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. మంచి నైపుణ్యాలు కలిగి ఉంటే దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. ఉద్యోగాల కోసం తమ ప్రాంతానికే పరిమితం కాకుండా ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడికి వెళ్లి పనిచేసే స్ఫూర్తిని యువత పెంపొందించుకోవాలని సూచించారు

విదేశాల్లో తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టామ్‌కామ్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందించి జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌కు రూ.90 కోట్లు కేటాయించిందని తెలిపారు. జర్మనీ పర్యటన సందర్భంగా అక్కడి ప్రతినిధులతో చర్చలు జరిపినప్పుడు తెలంగాణ నుంచి శిక్షణ పొందిన యువతను పంపిస్తే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వారు ముందుకు వచ్చినట్లు చెప్పారు.

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు, విద్యార్థి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించిందని, ఇప్పటివరకు సుమారు లక్ష ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఉపాధ్యాయులు, నర్సులు, సింగరేణి, ఇతర ప్రభుత్వ సంస్థల్లో చేపట్టిన నియామకాలను కలిపి సుమారు లక్ష ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో మరో లక్ష ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

చెన్నూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఐటీఐ ఉత్తీర్ణులైన సుమారు 100 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే వారు ూ1, ూ2 స్థాయిలను పూర్తి చేశారని, తదుపరి దీ1, దీ2 స్థాయిలను పూర్తి చేసిన అనంతరం విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. మణుగూరు ప్రాంతంలో కూడా ఇదే తరహాలో నైపుణ్య, విదేశీ భాషా శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మణుగూరు ప్రాంతంలో ఐటీసీ సంస్థతో సమన్వయం చేసుకుని సీఎస్ఆర్ నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. సుమారు 100 మంది యువతకు శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పించేలా పరిశ్రమలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ .మణుగూరు వంటి ఆదివాసీ ప్రాంతంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏటీసీ ఏర్పాటు కావడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. జపనీస్ వంటి విదేశీ భాషలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. ఏటీసీ విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను అభినందించిన ఆయన, విద్యార్థుల సృజనాత్మకతను మరింత ప్రోత్సహించాలని కోరారు. ఐటీఐల్లో చదువుతున్న గిరిజన, పేద, కార్మిక కుటుంబాల పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారి భవిష్యత్తును మెరుగుపరచవచ్చన్నారు.

స్పోర్ట్స్ గ్యాలరీ

క్రికెట్‌లో ప్రమాదం.. ఐసీయూలో చేరిన అంపైర్



ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2026లో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఓ బ్యాటర్ కొట్టిన బంతి అంపైర్ తాకింది. అతడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన న్యూఢిల్లీ టైగర్స్, ఈస్ట్ ఢిల్లీ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే...న్యూఢిల్లీ టైగర్స్ ఇన్నింగ్స్‌లో 18వ ఓవర్‌లో లక్ష్య తరేజా అనే బ్యాటర్ పవర్‌ఫుల్ స్ట్రైట్ డ్రైవ్ ఆడాడు. ఆ బంతి కాస్త మెయిన్ అంపైర్‌గా ధర్మేశ్ భరద్వాజ్ చెవి భాగంలో బలంగా తాకింది. అంపైర్ అప్రమత్తమై కిందికి వంగినప్పటికీ బంతి నుంచి తప్పించుకోలేకపోయాడు. వెంటనే అంపైర్‌ను పరీక్షించిన ఫిజియోలు మైదానం నుంచి బయటకు పంపించారు. ప్రస్తుతం అతడికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారని సమాచారం. అయితే ఈ అంపైర్‌కు మైదానంలో బంతి తాకడం ఇదే తొలిసారి కాదు.ఇదే సీజన్ ఆరంభంలో మరో బ్యాటర్ ఆడిన స్ట్రైట్ డ్రైవ్ అతని భుజానికి బలంగా తాకింది. కానీ ఆ సమయంలో పెద్ద గాయం కాలేదు. అంపైర్‌ను గాయపర్చిన లక్ష్య తరేజా 25 బంతుల్లో ఫోర్‌తో 21 పరుగులు చేశాడు. మరోవైపు ఈ వీడియోను చూసిన నెటిజన్లు 'పాపం అంపైర్' అంటూ సానుభూతి చూపిస్తున్నారు. అంపైర్లు కూడా హెల్మెట్‌లు వాడాలని, టీ20 ఫార్మాట్‌లో తప్పనిసరి చేయాలని సూచిస్తున్నారు.

డీఆర్ఎస్‌తో ఊహించని లైఫ్.. పడిక్కల్‌ను హగ్ చేసుకున్న రాహుల్!

శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ నాలుగో రోజు ఆట ప్రారంభమైంది. లంక బ్యాటర్ల తరహాలోనే టీమిండియా బ్యాటర్లు పరుగులు సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇది ఇలా ఉంటే.. ఇవాళ ఆటలో భారత్ వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ ఊహించని లైఫ్ అందుకున్నాడు. దీంతో ఒక్కసారిగా భావోద్వేగానికి గురైన రాహుల్.. దేవదత్ పడిక్కల్ ను గట్టిగా హగ్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.టీమిండియా రెండో ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య వేసిన అద్భుతమైన బంతి రాహుల్ కాలికి తగిలింది. దీంతో లంక ప్లేయర్లు అప్పిల్ చేయగా ఫీల్డ్ అంపైర్ రాహుల్‌ను ఔటైనట్లు ప్రకటించాడు. అయితే, నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న దేవ్‌దత్ పడిక్కల్ వెంటనే జోక్యం చేసుకున్నాడు. డీఆర్ఎస్ (ఆఖీూ) తీసుకోవాలని రాహుల్‌ను ఒప్పించాడు. దీంతో రాహుల్ అయిష్టంగానే రివ్యూ కోరాడు. రీప్లేలో బాల్ ట్రాకింగ్ పరిశీలించగా.. బంతి



లెగ్ స్టంప్ పైనుంచి వెళ్తున్నట్లు తేలడంతో అంపైర్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. లైఫ్ దక్కడంతో ఊపిరి పీల్చుకున్న రాహుల్, తనను కాపాడిన పడిక్కల్‌ను గట్టిగా హగ్ చేసుకున్నాడు. ఈ దృశ్యం మ్యాచ్‌లోనే హైలెట్‌గా నిలిచింది.అయితే, తనకు వచ్చిన అవకాశాన్ని రాహుల్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రివ్యూ తర్వాత కొద్దిసేపు దూకుడుగా ఆడిన రాహుల్ (47 బంతుల్లో 35 పరుగులు) మళ్లీ జయసూర్య బౌలింగ్‌లోనే మిడాఫ్ దిశగా భారీ షాట్‌కు ప్రయత్నించి మిల్టన్ రత్నాయకేకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.

17 మంది అథ్లెట్లకు అర్జున అవార్డులు.. పూర్తి జాబితా ఇదే!

ప్రతిష్ఠాత్మక జాతీయ క్రీడా పురస్కారం అర్జున అవార్డులను కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. 2025 సంవత్సరానికి సంబంధించి 17 మంది క్రీడాకారులను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. అయితే అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్నకు ఈసారి ఎవరినీ ఎంపిక చేయకపోవడం గమనార్హం. అర్జున అవార్డుల జాబితాలో అథ్లెట్ తేజస్విన్ శంకర్, చెస్ ప్లేయర్ దివ్యా దేశ్‌ముఖ్, బ్యాడ్మింటన్ స్టార్ పుల్లెల గాయత్రి గోపిచంద్ తదితరులు చోటు దక్కించుకున్నారు.

అర్జున అవార్డు గ్రహీతలు వీరే..

అథ్లెటిక్స్: తేజస్విన్ శంకర్, మహమ్మద్ అజ్మల్ వి, ప్రియాంక గోస్వామి.బ్యాడ్మింటన్: త్రీసా జాలీ, పుల్లెల గాయత్రి గోపీచంద్‌బాక్సింగ్: నరేందర్ బెర్వాల్ చెస్: విదిత్ సంతోష్ గుజరాతి, దివ్యా దేశ్‌ముఖ్‌పారా షూటింగ్: ధనుష్ శ్రీకాంత్‌హాకీ: లాల్‌రెమ్సియామి, రాజ్‌కుమార్ పాల్‌కబడ్డీ: సుర్జీత్, పూజ పారా-షూటింగ్: రుద్రాంశ్ ఖండేల్వాల్‌పారా-అథ్లెటిక్స్: ఏక్తా భ్యాన్‌రోయింగ్: అరవింద్ సింగ్‌షూటింగ్: అఖిల్ షియోరాన్‌లైఫ్‌టైమ్ అర్జున అవార్డు 1962 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత ఫుట్‌బాల్ జట్టులో సభ్యుడైన మాజీ ఆటగాడు ఐ. అరుమైనాయగానికి అర్జున అవార్డు (లైఫ్‌టైమ్) దక్కింది.

ద్రోణాచార్య అవార్డులు

ద్రోణాచార్య అవార్డులు రెగ్యులర్ కేటగిరీలో పార్వీర్ సింగ్ (అథ్లెటిక్స్), ఛోటేలాల్ యాదవ్ (బాక్సింగ్), నేహా నండ్‌కుమార్ చవాన్ (షూటింగ్) ఎంపికయ్యారు. లైఫ్‌టైమ్ కేటగిరీలో ధర్మేంద్ర సింగ్ యాదవ్ (బాక్సింగ్), వీరేందర్ కుమార్ (రెజ్లింగ్) పురస్కారాలకు ఎంపికయ్యారు. రాష్ట్రీయ క్రీడా ప్రోత్సాహన్ పురస్కారాన్ని పుణెలోని ఆర్మీ పారా ఒలింపిక్ నోడ్‌కు ప్రకటించారు.

ఆగస్టు 29 సంప్రదాయానికి బ్రేక్

సాధారణంగా జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం ఆగస్టు 29న జరుగుతుంది. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆ రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తారు. అయితే కరోనా తర్వాత ఈ సంప్రదాయంలో మార్పులు వచ్చాయి. క్రీడా క్యాలెండర్‌కు అనుగుణంగా అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 2025లోనూ పురస్కారాల ప్రదానోత్సవం జనవరి 17న జరిగింది.



ఆట అదిరినా.. 'విలియమ్స్ సిస్టర్స్'కు విజయం దక్కలే..!



ఒకప్పుడు మహిళల టెన్నిస్‌ను ఏలిన 'విలియమ్స్ సిస్టర్స్' మునపటి జోరు చూపలేకపోయారు. కోర్టులోకి దిగారంటే తిరుగులేని ఆధిపత్యంతో రికార్డులు బద్దలుకొట్టే సెరీనా విలియమ్స్, వీనస్ విలియమ్స్‌లు నాలుగేళ్ల తర్వాత డబుల్స్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఓటమి చవిచూశారు. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో సిన్సినాటి ఓపెన్‌లో బరిలోకి దిగిన ఈ అమెరికా నల్లకలువలు ప్రేక్షకులను అలరించారు. కానీ, మ్యాచ్ మాత్రం గెలవలేకపోయారు.గ్రాండ్‌స్లామ్, ఏటీపీ టూర్.. టోర్నీ ఏదైనా టైటిల్ మాదే అన్నట్టు చెలరేగి ఆడే విలియన్స్ సిస్టర్స్ మరోసారి జంటగా అభిమానులను అలరించారు. నాలుగేళ్ల విరామం తర్వాత వీరిద్దరూ మహిళల డబుల్స్‌లో తొలిసారి ఆడారు. సిన్సినాటి ఓపెన్‌లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన వీరు అనూహ్యంగా మర్టా కొస్టుక్ ? పీటన్ స్టీర్న్స్ చేతిలో ఓటమి పాలయ్యారు .కోర్టులో తమదైన షాట్లతో ఆకట్టుకున్న ఈ వెటరన్ సిస్టర్స్ తొలి సెట్ కోల్పోయినా రెండో సెట్‌లో పుంజుకున్నారు. కానీ, నిర్ణయాత్మక మూడో సెట్‌లో మాత్రం తేలిపోయారు. మొత్తంగా మూడు సెట్ల పోరులో 2-6, 6-1, 8-10తో మ్యాచ్ చేజార్చుకుని టోర్నీ నుంచి నిష్క్రమించారీ లెజెండ్స్. ఇదివరకూ 2022 యూఎస్ ఓపెన్‌లో చివరిసారిగా కలిసి ఆడారీ వెటరన్ సిస్టర్స్. గతంలో డబుల్స్ జోడీగా వీరు 14 టైటిళ్లు సాధించిన విషయం తెలిసిందే.

ఓపెనర్‌గా రెన్‌షా.. వార్నర్ తర్వాత ఏడుగురిని మార్చిన ఆస్ట్రేలియా..!



సొంతగడ్డపై బంగ్లాదేశ్ చేతిలో ఘోర ఓటమితో ఆస్ట్రేలియా క్రికెట్‌మేల్కొంది. ప్రపంచ నంబర్ 1 జట్టైన తమను బంగ్లా 9 వికెట్లతో చిత్తు చేయడాన్ని నమ్మలేకపోతున్న ఆసీస్ సెలెక్టర్లు.. రెండో టెస్టుకు కీలక మార్పు చేశారు. ఓపెనర్‌గా విఫలమవుతున్న జేక్ వెథెరాల్డ్‌పై వేటు వేసి.. మాథ్యూ రెన్‌షా(ను తీసుకున్నారు. దాంతో, మూడేళ్ల తర్వాత ఈ లెఫ్ట్ హ్యాండర్ టెస్టు జట్టుకు ఎంపికయ్యాడు. అయితే.. మూడో స్థానంలో నిరాశపరుస్తున్న మార్నస్ లబూషేన్‌కు మరో అవకాశం ఇచ్చారు.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి)లో ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కూర్చుకున్న ఆస్ట్రేలియా? స్వదేశంలో బంగ్లాదేశ్ ఇచ్చిన షాక్‌తో మార్పులకు శ్రీకారం చుట్టింది. డార్విన్ టెస్టులో 9 వికెట్ల ఓటమికి ప్రతీకారంతో రగిలిపోతున్న కమిన్స్ సేన మెక్‌కేలో జరుగనున్న రెండో టెస్టుకు భారీ మార్పు చేసింది. జేక్ వెథెరాల్డ్ స్థానంలో మాథ్యూ రెన్‌షా ఓపెనర్‌గా ఎంపిక చేశామని కోచ్ మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు. దాంతో, ఇటీవల కాలంలో సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడు ఏడో ఓపెనర్ కానున్నాడు.డేవిడ్ వార్నర్ వీడ్కోలు అనంతరం.. ఆసీస్ సెలెక్టర్లు పలువురిని పరీక్షించారు. ఉస్మాన్ ఖవాజా జతగా.. హెడ్, స్మిత్, నాతన్ మెక్‌స్వీనే, సామ్ కొన్‌స్టాన్స్, లబూషేన్ వీరిని ఆడించారు. ఖవాజా రిటైర్మెంట్‌తో.. హెడ్ ఓపెనర్‌గా స్థిరపడగా అతడికి సరైన జోడీ మాత్రం దొరకడం లేదు. రెండో టెస్టు ఆగస్టు 22న మొదలవ్వనుంది. మరి.. రెన్‌షా ఏ మేరకు రాణిస్తాడో చూడాలి.ఆస్ట్రేలియా స్క్వాడ్ : ప్యాట్ కమిన్స్(కెప్టెన్), స్కాట్ బొలాండ్, అలెక్స్ క్యారీ, కామెరూన్ గ్రీన్, హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, లబూషేన్, నాథన్ లియాన్, మాథ్యూ రెన్‌షా, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టెర్.

అర్ధశతకంతో చెలరేగిన పంత్.. శ్రీలంక ముందు భారీ లక్ష్యం..!

గాలే టెస్టుపై పట్టుబిగించిన భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోర్‌కే ఆలౌటైంది. దేవ్‌దత్ పడిక్కల్(44), రిషభ్ పంత్(66) మినహా ఎవరూ రాణించకున్నా టీమిండియా భారీ ఆధిక్యం సాధించింది. మిడిలార్డర్ విఫలమైనా పంత్ తానె టెస్టుల్లోఎందుకు ప్రత్యేకమో చాటుతూ అర్ధ శతకంతో కదం తొక్కాడు. అయితే.. లంచ్ తర్వాత లంక పేసర్లు అసితా ఫెర్నాండో(4-31), ప్రభాత జయసూర్య(3-43)లు చెలరేగగా భారత్ 193కే పరిమితమైంది. లంక ముందు 372 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించి భారత్.తొలి మూడు రోజులు గాలే స్టేడియంలో అదరగొట్టిన భారత జట్టు నాలుగో రోజు తడబడింది. తొలి సెషన్ నుంచి శ్రీలంక పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో శుభారంభం దక్కలేదు. ఓపెనర్ యశస్వీ(0)ని అసితా ఫెర్నాండో డకౌట్ చేయగా, కేఎల్ రాహుల్(35)ను ప్రభాత జయసూర్యలు ఔట్ చేసి లంకకు బ్రేకిచ్చారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (8) సైతం నిరాశపరచగా.. 81వద్దే మూడు వికెట్లు పడ్డాయి. అయితే.. తొలి ఇన్నింగ్స్ శతక వీరుడు దేవ్‌దత్ పడిక్కల్(44) నేను ఉన్నాగా అంటూ టీమిండియాను ఆదుకున్నాడు.అనంతరం ధ్రువ్ జురెల్(7) సైతం విఫలమైనా.. రిషభ్ పంత్(66) తన స్టయిల్లో విజృంభించాడు. ఎడాపెడా బౌండరీలు బాది.. మెరుపు అర్ధ శతకంతో లంక బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. టెస్టుల్లో 20వ హాఫ్ సెంచరీ, వంద సిక్సర్లతో అలరించిన పంత్‌ను లహిరు కుమార వెనక్కి పంపాడు. అంతే.. అక్కడితో టెయిలెండర్లను లంక బౌలర్లు చకచకా చుట్టేశారు. దాంతో.. పంత్ ఔటైన 19 పరుగులకే టీమిండియా ఇన్నింగ్స్ ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసిన భారత్? ఈసారి మాత్రం 193కే ఆటౌటైంది. అయినా కూడా.. ఆతిథ్య జట్టుకు 372 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.



సినిమా

రామాయణం స్పెషల్ ప్రమోషన్స్!

భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ప్రమోషన్స్ విషయంలో మేకర్స్ సరికొత్త వ్యూహాలకు తెరలేపారు. సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 18న జరగబోయే బిగ్ సినీ ఎక్స్పో 2026 వేదికగా ఈ చిత్రానికి సంబంధించిన ఎక్స్క్లూజివ్ ఫుటేజ్ను ప్రదర్శించనున్నట్లు అధికారిక సమాచారం వెలువడింది. ఈ ప్రత్యేక ప్రదర్శనకు సంబంధించిన అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే? ఈ విజువల్స్ సాధారణ ప్రేక్షకులకు కాకుండా థియేటర్ ఓనర్స్ , ఇండస్ట్రీ ప్రతినిధుల కోసం మాత్రమే ప్రత్యేకంగా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు బయట ప్రపంచానికి చూపించని కొన్ని అరుదైన, అత్యున్నత సాంకేతిక విలువలతో కూడిన విజువల్స్ ఇందులో ఉండనున్నాయి. థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఎలా? ఉండబోతుందో ట్రేడ్ వర్గాలకు ముందే పరిచయం చేయడమే ఎక్స్క్లూజివ్ స్క్రీనింగ్ ఉద్దేశం. భారీ బడ్జెట్తో తెరకెక్కుతున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ విజువల్ గ్రాఫిక్స్ విషయంలో హాలీవుడ్ స్థాయి ప్రమాణాలను పాటిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. బిగ్ సినీ ఎక్స్పోలో ప్రదర్శించబోయే ఫుటేజ్ సినిమా స్థాయిని మరింత పెంచుతుందని, థియేటర్ యజమానుల్లో సరికొత్త జోష్ నింపుతుందని చిత్ర బృందం బలంగా విశ్వసిస్తోంది. ం విజువల్ వండర్గా రాబోతున్న ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో నెలకొన్న అంచనాలు ఈ ప్రదర్శనతో మరింత బలపడనున్నాయి. సినిమా విడుదల తేదీకి సంబంధించి కూడా చిత్ర యూనిట్ ఇప్పటికే స్పష్టతకు వచ్చింది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ మహాకావ్యం అత్యంత వైభవంగా ఈ ఏడాది దివాళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సీజన్ను టార్గెట్ చేస్తూ మేకర్స్ చేస్తున్న భారీ ప్లానింగ్ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు .. గ్రాఫిక్స్ వర్క్ అత్యంత వేగంగా జరుగుతున్నాయి. రామాయణ ఇతిహాసాన్ని ఆధునిక సాంకేతికతతో, నూతన హంగులతో తెరపైకి తీసుకురావడంలో దర్శకుడు – సాంకేతిక నిపుణుల బృందం ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా మలుస్తోంది. నటీనటుల ఎంపిక నుండి ప్రతి చిన్న వివరంలోనూ క్వాలిటీ తగ్గకుండా చూసుకుంటున్నారు. భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ ఇతిహాసాన్ని సెల్యులాయిడ్పై ఆవిష్కరించేందుకు దర్శకుడు చేస్తున్న కృషికి సాంకేతిక నిపుణుల ప్రతిభ తోడై తెరపై ఓ అద్భుతం ఆవిష్కృతం కాబోతోందని ముందే జోస్యం చెబు తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత నిర్మాణ విలువలు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా గ్లోబల్ ఆడియన్స్ను కూడా ఆకట్టుకునేలా సినిమాను రూపొందిస్తున్నారు. ఇప్పటికే ప్రచార చిత్రాలు ఎక్స్క్లూజివ్ ఫుటేజ్ క్రియేట్ చేస్తున్న హైప్ తో అంచనాలు ఆకాశన్నంటుతున్నాయి.



సినీ లవర్స్కు పండగే పండగ



నేడు ఒక్కరోజే ఆరు సినిమాలు విడుదల ,పంద్రగాస్ట్ సినీ లవర్స్కు పండగ చేయబోతోంది. వలు సినిమాలు 14న శుక్రవారం విడుదల కాబోతున్నాయి. ఇందులో సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. మమితా బైజు కథానాయిక. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రం సినిమాపై అంచనాలను పెంచింది. పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్ (సూర్య) కొడుక్కి ఉన్న ఆరోగ్య సమస్య ఓ సవాల్గా మారుతుంది. ఆ బాబు ఆపరేషన్కి అవసరమైన అవయవదానం వెతుకుతుండగా మ్యాడీ అనే యువతి పరిచయమవడం.. ఆమె రాకతో ఆ తండ్రీకొడుకుల జీవితాలు ఎలా మారాయన్నది చిత్ర కథ. విచిత్రమైన పాత్రలు... సరదా సంఘటనలు... ఊహించని మలుపులతో రూపొందుతున్న సినిమానే మా 'పళ్ళ బురుసు' అంటున్నారు ఉదయ్ చౌహాన్. ఆయన దర్శకత్వంలో.. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్త నిర్మాణంలో రూపొందింది. 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. కామెడీ, భావోద్వేగాల మేళవింపుగా ఓ ప్లలెటూరి కథతో మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.'ఆధ్యాత్మిక అంశాలతో మిళితమై ఉన్న మిస్టిక్ థ్రిల్లర్ 'అగధ' అంటున్నారు హీరో శ్రవణ్ రెడ్డి. ఆయన కీలక పాత్రలో కామాక్షి భాస్కర్ల, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. ఎంఎస్ రాజు తెరకెక్కించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఇందులో భయపెట్టే అంశాలు మాత్రమే కాదు... అంతకుమించిన కథ ఉందని చిత్ర బృందం చెబుతోంది. 'నేటి యువతరానికి కనెక్ట్ అయ్యే సినిమా 'హుషార్ పిట్టలు'. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుంది' అంటున్నారు నిర్మాత డి.సురేశ్బాబు. అన్ను, వాసవి గణెళిశన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని బిక్షు తెరకెక్కించారు. వెంకట్ యాదవ్ నిర్మించారు. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ సంస్థ విడుదల చేస్తోంది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ఈ సమాజంలో కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా దీన్ని రూపొందించినట్లు దర్శకుడు చెబుతున్నారు.ఇకపోతే విశాల్ కథానాయకుడిగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన చిత్రం 'మకుటం'. ఆర్బీ చౌదరి నిర్మాత. దుషార విజయన్, అంజలి కథానాయికలు. ఈ మూవీ తమిళ, తెలుగు భాషల్లో 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. లింగ, కృపాకర్ అనే రెండు వైవిధ్యమైన పాత్రల్లో మూడు విభిన్న గెటప్పులలో విశాల్ కనిపించిన విధానం.. యాక్షన్ అలరిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రలో 2007లో దర్శకుడు మోహిత్ సూరి తెరకెక్కించిన సినిమా 'ఆవారాపన్'. ఇప్పుడీ సినిమాకి సీక్వెల్గా రూపొందిన చిత్రం 'ఆవారాపన్ 2'. ఇమ్రాన్ హష్మీ, దిశా పటానీ జంటగా నటిస్తున్నారు. నితిన్ కక్కర్ దర్శకుడు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచాయి. ఇమ్రాన్ డైలాగ్స్తో పాటు దిశా నటన అలరిస్తోంది. ఇమ్రాన్ ఇందులో శివమ్ పండిట్ పాత్రలో కనిపించనున్నారు. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో రాజ్కుమార్ సంతోషి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బట్వారా 1947' ప్రీతి జింటా, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థ రూపొందించిన చిత్రమిది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14న విడుదల కానుంది. దేశ విభజన కాలం నాటి హింసాత్మక పరిస్థితుల మధ్య చిక్కుకున్న ఓ కుటుంబ నేపథ్యంలో భావోద్వేగభరితంగా ఈ సినిమాను తీర్చిదిద్దారు.





త్రివిక్రమ్తో మా బంధం బలమైనది

ఒక బ్యానర్లో పనిచేసే వ్యక్తుల మధ్య మంచి అనుబంధం ఏర్పడితే.. అదే బంధం కొనసాగుతుందని, దానికి ప్రత్యేకమైన అగ్రిమెంట్లు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ.. నిర్మాతల కాంపౌండ్స్, దర్శకుడు త్రివిక్రమ్తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్తో వారి కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి నాగవంశీ మాట్లాడుతూ.. తన బాబాయి (చిన్నబాబు) ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న సమయంలో తొలి సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలోనే చేయాలని కోరుకున్నారని తెలిపారు. త్రివిక్రమ్ వనితీరు, సినిమాలపై ఆయనకు ఉన్న అభిమానం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆ సమయంలో 'జులాయి' సినిమా ప్రారంభమైనప్పటి నుంచి త్రివిక్రమ్తో తమ అనుబంధం మరింత బలపడిందని నాగవంశీ పేర్కొన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' అనే బ్యానర్ పేరును కూడా త్రివిక్రమే సూచించారని, ఆ బ్యానర్ లోగోను సైతం ఆయనే డిజైన్ చేశారని వెల్లడించారు. 'అప్పటి నుంచి ఇప్పటివరకు త్రివిక్రమ్ బయట బ్యానర్లో సినిమా చేయలేదు. దీనికి ఎలాంటి అగ్రిమెంట్లు లేవు. మా మధ్య ఉన్న రిలేషన్షిప్ అలాంటిది. ఒక ఫ్యామిలీలా అయిపోయాం' అని నాగవంశీ చెప్పుకొచ్చారు.త్రివిక్రమ్ తమ బ్యానర్తోనే వరుసగా సినిమాలు చేస్తూ ప్రయాణం కొనసాగిస్తున్న నేపథ్యంలో.. తమ వైపు నుంచి కూడా ఆయనకు ఎక్స్క్లూజివిటీ ఇవ్వడం సహజమేనని నాగవంశీ అన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' బ్యానర్ను ప్రధానంగా త్రివిక్రమ్ సినిమాల కోసం కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే త్రివిక్రమ్కు ఆ బ్యానర్లో వాటా ఉందనే ప్రచారంపై కూడా నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్లో త్రివిక్రమ్కు ఎలాంటి షేర్ లేదని, ఆయనకు రెమ్యునరేషన్ మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఆయనకు సంబంధించిన షేర్ సితార ఎంటర్టైన్మెంట్స్లో ఉంటుందని తెలిపారు. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్కు సంబంధించిన ప్రాజెక్టుల్లో త్రివిక్రమ్ కీలకంగా భాగస్వామ్యం అవుతున్నారని, స్క్రిప్టులు, ఇతర సినిమా విషయాల్లో ఆయన సలహాలు కూడా తీసుకుంటామని నాగవంశీ వెల్లడించారు. త్రివిక్రమ్తో తమ బంధం కేవలం సినిమాలకు సంబంధించినది మాత్రమే కాదని.. సంవత్సరాలుగా కొనసాగుతున్న అనుబంధమే తమ ప్రయాణానికి కారణమని నాగవంశీ చెప్పుకొచ్చారు.



Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844